RNI:TS-28-0030298

# తెలంగాణ డైలి న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలాల రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సాహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

epaper.tgdailynews.com | సంపుటి : 01 సంచిక : 212 | బుధవారం, ఆగస్టు 11, 2026, | పేజీలు - 06 | వెల : 3/-

## ఆగస్టు 15న జెండా పండుగను సగర్వంగా

# నిర్వహించుకుందాం

### : ప్రధాని మోదీ..



**ఢిల్లీ:** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ (మంగళవారం) ఓ వీడియో పోస్టు చేశారు. ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించాలని మోదీ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించండి, వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయండి. హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఓ వేడుకలా నిర్వహించాలని కోరారు.త్రివర్ణ పతాకం మనకు గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందించేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుందని ప్రధాని చెప్పుకొచ్చారు. ఈసారి హర్ ఘర్ త్రివర్ణ ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, భారత్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు.

## పేద పిల్లల కలలకు చిరునామాగా..

## యంగ్ ఇండియా స్కూల్స్

### : సీఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్, ఆగస్టు 11:** తెలంగాణ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రతి విద్యార్థికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో ఈ విద్యాలయాలు నిర్మితమవుతున్నాయని సీఎం వెల్లడించారు.సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్..'భవనాలు నిర్మించడం సులభమే.. కానీ కలలకు పునాదులు వేయాలంటే ప్రభుత్వానికి సంకల్పం ఉండాలి. ఆ సంకల్పంతోనే తెలంగాణలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా రూపుదిద్దుకుంటున్నాయి. ఆర్థిక, సామాజిక అసమానతలకు ముగింపు పలుకుతూ.. కులం, మతం, ప్రాంతం, కుటుంబ నేపథ్యం అనే గీతలను చెరిపేస్తూ.. ప్రతి చిన్నారికీ ప్రపంచ స్థాయి విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. ప్రతి నియోజకవర్గంలో అత్యాధునిక వసతులతో నిర్మితమవుతున్న ఈ విద్యాలయాలు.. పేద కుటుంబాల పిల్లలను రేపటి శాస్త్రవేత్తలుగా, పరిపాలకులుగా, పారిశ్రామికవేత్తలుగా, నవభారత నిర్మాతలుగా తీర్చిదిద్దే జ్ఞాన మందిరాలుగా నిలవబోతున్నాయి. పేద పిల్లల కలలకు చిరునామాగా... తెలంగాణ మోడల్‌కు ప్రతీకగా... సీఎం రేవంత్ రెడ్డి పోస్ట్ చేశారు.

## రిజిస్ట్రేషన్లను గుడ్డిగా తిరస్కరించొద్దు

### : మంత్రి పొంగులేటి



**హైదరాబాద్, ఆగస్టు 11 :** నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు. చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మాటిచ్చారు. ఈరోజు (మంగళవారం) హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి కలెక్టర్లతో మంత్రి పొంగులేటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. కొత్తగా ఎలాంటి భూములను నిషేధిత జాబితాలో చేర్చలేదని స్పష్టం చేశారు.దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని మంత్రి పొంగులేటి ఆదేశించారు. భూ రెగ్యులరైజేషన్‌కు సంబంధించిన డాక్యుమెంట్లన్నీ ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ నెల 14వ తేదీలోగా అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో పెట్టాలని దిశానిర్దేశం చేశారు. ఫోర్జరీ డాక్యుమెంట్లకు చెక్ పెట్టేందుకే ఆన్‌లైన్ విధానం అమల్లోకి తీసుకువచ్చామని తెలిపారు. సబ్ రిజిస్ట్రార్ల విచక్షణాధికారాలకు చెక్ పెడుతున్నామని వెల్లడించారు. ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల ఆధారంగానే రిజిస్ట్రేషన్లపై నిర్ణయం తీసుకుంటామని చెప్పుకొచ్చారు.ూాదీ దరఖాస్తులను నేరుగా కలెక్టర్లకు పంపాలి.. దరఖాస్తులను ఇక తహసీల్దార్లకు కాకుండా నేరుగా కలెక్టర్లకు పంపాలని మంత్రి పొంగులేటి సూచించారు. రిజిస్ట్రేషన్లను గుడ్డిగా తిరస్కరించొద్దని ఆదేశించారు.

## తమిళనాడు అసెంబ్లీలో నీట్‌కు వ్యతిరేకంగా తీర్మానం..

### టీవీకే ప్రభుత్వానికి డీఎంకే, ఏఐఏడీఎంకే మద్దతు

**తమిళనాడు:**వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు ఉద్దేశించిన నీట్ పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం తమిళనాడు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టింది. ఈ తీర్మానానికి ప్రధాన విపక్షాలైన డీఎంకే, ఏఐఏడీఎంకే సంపూర్ణ మద్దతు ప్రకటించగా.. భాజపా సభ నుంచి వాకౌట్ చేసింది. నీట్ స్థానంలో ప్లస్ టు మార్కుల ఆధారంగానే మెడికల్ సీట్లు కేటాయించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

దేశవ్యాప్తంగా వైద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే 'నీట్' ప్రవేశ పరీక్షపై తమిళనాడు ప్రభుత్వం మరోసారి తీవ్ర నిరసన స్వరం వినిపించింది. జాతీయ స్థాయి నీట్ పరీక్షను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ.. ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వం రాష్ట్ర శాసనసభలో సంచలన తీర్మానాన్ని ప్రవేశ పెట్టింది. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి కె. అరుణ్‌రాజ్ మంగళవారం ఈ ప్రతిపాదిత తీర్మానాన్ని సభ ముందుకు తీసుకువచ్చారు. అయితే ఈ తీర్మానానికి ప్రధాన ప్రతిపక్షాలైన



డీఎంకే, ఏఐఏడీఎంకేలతో పాటు టీవీకే మిత్రపక్షాలు సైతం పరిపూర్ణ మద్దతు ప్రకటించాయి. అయితే ఈ అంశంపై నిరసన తెలుపుతూ భారతీయ జనతా పార్టీ సభ్యులు మాత్రం అసెంబ్లీ నుంచి వాకౌట్ చేయడం గమనార్హం.

'కేసీఆర్‌ను మోసం చేయడం ఇష్టం లేదు, అన్నం పెట్టిన వాళ్లను మర్చిపోలేను'.. పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు

రాశ్ ఖుశ్రీ.ఎబశ్రీఫ్‌శీఖ: సుకన్య సమృద్ధి స్కీమ్‌లో.. నెలకు రూ.500, రూ.1000 జమ చేస్తే ఎంతొస్తుంది? లెక్కలు ఇవే.. అగ్ని పరీక్షలో హీట్.. 70 మందిలో నిలిచేదెవరు?.. గడగడలాడించిన జ్యూరీకోచింగ్ సెంటర్ల వ్యాపారీకరణ.. పేద విద్యార్థులకు అన్యాయం!అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి కె. అరుణ్‌రాజ్ ప్రసంగిస్తూ నీట్ విధానం వల్ల కలుగుతున్న నష్టాలను ఎండగట్టారు. నీట్ పరీక్ష ప్రవేశ పెట్టిన నాటి నుంచి విద్యార్థుల దృష్టంతా సాధారణ చదువుల నుంచి ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల వైపు మళ్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విపరీతంగా ఫీజులు వసూలు చేసే కోచింగ్ సంస్థలు గల్లీ గల్లీకీ పెరిగిపోయాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితి వల్ల గ్రామీణ ప్రాంతాలకు చెందిన, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు వైద్య విద్య అవకాశాలను తీవ్రంగా కోల్పోతున్నారని విచారం వ్యక్తం చేశారు. నీట్ విధానం అనేది సామాజిక న్యాయం, సమానత్వం, రాష్ట్రాల రాజ్యాంగబద్ధ హక్కులకు గుర్తుచేశారు.

## వందేమాతరం కూడా ఇక జనగణమనతో సమానం..

# బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం..

**ఢిల్లీ:**భారత జాతీయ గీతం 'జన గణ మన' తరహాలోనే 'వందేమాతరం'కు కూడా ఇకపై చట్టపరమైన రక్షణ లభించనుంది. 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ బిల్లు'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది 1971 నాటి బిల్లులోని సెక్షన్ 3ను సవరించడం ద్వారా 'వందేమాతరం'ను కూడా చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. జాతీయ గీతాన్ని అడ్డుకోవడం లేదా దాని గౌరవాన్ని భంగపరిచేలా వ్యవహరించడంపై చట్టపరమైన చర్యలకు అవకాశం ఉంటుంది. అయితే అదే స్థాయిలో వందేమాతరానికి ఇప్పటివరకు ప్రత్యేక రక్షణ




లేదు. తాజా సవరణ వందేమాతరానికి కూడా చట్ట పరమైన రక్షణ కల్పించింది కొత్త చట్టం ప్రకారం 'వందేమాతరం' గానం జరుగుతున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా ఆ గానం చేస్తున్న సమూహానికి అంతరాయం కలిగించడం శిక్షార్హమైన నేరం దీనికి మూడేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంటుంది. వందేమాతరానికి చట్టపరమైన రక్షణ కల్పించే సవరణ బిల్లును పార్లమెంట్ గత నెలలో ఆమోదించింది. అనంతరం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. రాష్ట్రపతి ముర్ము సంతకం చేయ దంతో బిల్లు ఇప్పుడు వచ్చింది.

## రేవంత్‌రెడ్డి షెల్ కంపెనీల బాగోతాన్ని

# బయట పెడతాం

### : కేటీఆర్



**హైదరాబాద్, ఆగస్టు 11 :** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ షెల్ కంపెనీల బాగోతాన్ని బయటపెడతామని హెచ్చరించారు. ఈరోజు (మంగళ వారం) తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. కొండల్‌రెడ్డి టెస్ట్రాక్ట్ సంస్థకు చైర్మన్‌గా ఉన్నానని ఆయనే చెప్పారని అన్నారు. రేవంత్ బ్రదర్స్ సూటు బూట్లతో కంపెనీలు ఎలా పెట్టారని ప్రశ్నించారు. టెస్ట్రాక్ట్ కంపెనీలో ఒక్క ఎంప్లాయ్ కూడా లేరని చెప్పారు. ఆ కంపెనీకి వేల కోట్ల భూములు ఎలా కేటాయించారని ప్రశ్నించారు. ఆ కంపెనీకి కొండల్‌రెడ్డికి ఎలాంటి సంబంధం లేదని మంత్రి శ్రీధర్ బాబు ఎలా చెబుతారని నిలదీశారు.

## దశాబ్దాల నష్టానికి పరిహారం చెల్లించాలి..

## ఇరాన్ ముందు ట్రంప్ కొత్త డిమాండ్..




**అమెరికా :** ఇరాన్ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతలు మరోసారి ముదిరాయి. ఇరాన్ కారణంగా గత ఐదు దశాబ్దాల్లో అమెరికాకు జరిగిన ప్రాణ, ఆస్తి నష్టాలకు పరిహారం చెల్లించాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేశారు. ఇరాన్‌తో శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చల్లో ఈ అంశాన్ని కూడా ప్రస్తావిస్తామని ఆయన స్పష్టం చేశారు గత 50 సంవత్సరాలలో జరిగిన నష్టాలకు ఇరాన్ బాధ్యత వహించాలని ట్రంప్ డిమాండ్ చేశారు. ఇరాన్ కారణంగా సంభవించిన మరణాలు, యుద్ధాలు, దాడులు, ఇతర నష్టాలకు పరిహారం చెల్లించాలని ట్రంప్ అన్నారు. మరోవైపు ఇరాన్ కూడా అమెరికా నుంచి పరిహారం కోరింది. అమెరికా చేసిన సైనిక చర్యలకు పరిహారం చెల్లించాలని, తమపై విధించిన ఆంక్షలను తొలగించాలని కోరుతోంది. ఇక, శాంతి చర్చల్లో హోర్ముజ్‌ను తిరిగి తెరవడం కీలకంగా మారింది హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరవడానికి ఇరాన్ పలు షరతులు పెట్టింది అమెరికా తన సైనిక చర్యలను నిలిపివేయడం, ఆంక్షలను ఎత్తివేయడం, స్తంభింపజేసిన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడం, యుద్ధంలో జరిగిన నష్టాలకు పరిహారం చెల్లించడం వంటి అంశాలను ఇరాన్ ప్రస్తావిస్తోంది. ఇప్పుడు ట్రంప్ ఇరాన్ నుంచి పరిహారం కోరుతుండడం చర్చలను మరింత క్లిష్టంగా మార్చింది.

## వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర

# లక్ష్య సాధనకు సహకరించాలి

### : సీఎం చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 11 :** ప్రజల భాగస్వామ్యంతో పార్ట్‌నర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై ఈరోజు (మంగళవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు సీఎస్ సాయిప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. పార్ట్‌నర్స్ ఇన్‌నేషన్ బిల్డింగ్ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, ప్రజలు అంతా భాగస్వామ్యం కావాలని మార్గనిర్దేశం చేశారు.




ప్రతి ఉద్యోగి, ప్రతి అధికారి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలని సీఎం సూచించారు. గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. తమ ప్రభుత్వం మంచి పని చేస్తే ప్రజలు ఇన్వాల్వ్ అవుతారనడానికి భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవానికి వచ్చిన స్పందనే నిదర్శనమని తెలిపారు.అలాగే వాస్తవాలను ప్రజలకు వివరిస్తే.. ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారని, దీనికి కర్నూలులో డీఎస్సీ-2025 టీచర్లు చేపట్టిన కార్యక్రమమే ప్రత్యక్ష ఉదాహరణ అని సీఎం వ్యాఖ్యా నించారు. ఈ సమావేశంలో నెలవారీ ఆర్థిక ప్రగతి నివేదికపై సమీక్షించామని అన్నారు. జులైలో 10.70 శాతం వృద్ధిని నమోదు చేయగలిగామని తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఇప్పటి నుంచి ఎక్కువగా ఉండనుందని చెప్పారు. ఇప్పుడే అసలు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉందని.. వీటిని అధిగమించాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# దివ్యశక్తి పేపర్ మిల్ అరాచకం

- బోర్ కేసింగ్ పైపుల ద్వారా భూమిలోకి కలుషిత నీటి మళ్లింపు.
- చేతికొచ్చిన పంటలు నాశనం.. కన్నీరు ముడుస్తున్న రైతన్నలు
- తాగునీరు కూడా విషతుల్యమవుతోందని ఆందోళన
- కాలుష్య నియంత్రణ మండలి అధికారులు చర్యలు తీసుకోవాలని
- గ్రామస్తులు స్థానిక రైతుల డిమాండ్





**కొందుర్గు, ఆగస్టు 12 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** ఉమ్మడి కొందుర్గు మండల పరిధిలోని దివ్యశక్తి పేపర్ మిల్ యాజమాన్యం తీరుపై స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ నిర్వహణలో వెలువడే ప్రాణాంతక రసాయనాల కలుషిత నీటిని శుద్ధి చేయకుండా, బోర్ కేసింగ్ పైపుల ద్వారా నేరుగా భూగర్భంలోకి పంపుతున్నారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు.కంపెనీ యాజమాన్యం భూమిలోకి ఇంకింప జేస్తున్న విషతుల్యమైన నీరు పక్కనే ఉన్న తమ వ్యవసాయ భూముల్లోకి చేరుతోందని స్థానిక రైతులు వాపోతున్నారు. దీనివల్ల ఏళ్లుగా సాగు చేస్తున్న పంటలు చేతి కొచ్చే సమయానికి ఎండిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేసు_న్నారు. అంతేకాకుండా, పరిసర ప్రాంతాల్లో కొత్తగా బోర్లు వేస్తే కూడా విషపు నీరేవ స్తుందేమోనన్న భయంతో పరిసర గ్రామాల ప్రజలు, రైతులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఈ విషయమై స్థానిక రైతు లు జిలేళ్ళ బాలరాజు, జోసెఫ్ తదితరులు మాట్లాడుతూ.. మా భూముల్లోకి విషపు నీరు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని దివ్యశక్తి పేపర్ మిల్ యాజమా న్యానికి ఎన్నిసార్లు విన్నవించినా వారు కనీసం పట్టించుకోవడం లేదు. ప్రజా ఆరోగ్యం, రైతుల ప్రాణాల కంటే వారికి వ్యాపార లాభాలే ముఖ్యంగా మారాయి అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**కాలుష్య నియంత్రణ మండలికి ఫిర్యాదు చేస్తాం**

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ పరిసర ప్రాంతాలను తీవ్ర కాలుష్య మయం చేస్తున్న దివ్యశక్తి పేపర్ మిల్ యాజమాన్యంపై త్వరలోనే రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఉన్నతాధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తామని స్థానిక రైతులు స్పష్టం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి.

కంపెనీపై కఠిన చర్యలు తీసుకో వాలని, తమ పంట భూములను, తాగునీటి వనరులను కాపాడాలని ఈ ప్రాంత రైతాంగం డిమాండ్ చేశారు.

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో
# మాస శివరాత్రి పూజలు

**దోమ, ఆగస్టు 12 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** వికారాబాద్ జిల్లా దోమ మండలం గూడూరు గ్రామ సమీపంలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో మాస శివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకం, హోమ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. శ్రీ శివానంద గురు స్వామి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి.ఆలయంలో ప్రతి నెల మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇద్దరు దంపతులచే ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల దోమ మండలం శివారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పి. సత్యనారాయణ – స్వప్న దంపతులు ప్రత్యేక రుద్రాభిషేకం మరియు హోమంలో పాల్గొని స్వామివారికి పూజలు సమర్పించారు. ఈ



కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, కవితమ్మ, యాదవ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డితో పాటు గూడూరు, శివారెడ్డిపల్లి తదితర గ్రామాల ప్రజలు, శివ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ గావించారు.

# అనుమానాస్పద స్థితిలో మామా అల్లుళ్ల మృతి



**యాలాల, ఆగస్టు 12 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** అనుమానస్పదంగా ఇద్దరు వ్యక్తుల మృతి, వికారాబాద్ జిల్లా యాలాల మండలం కోకట్ గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఒకే గదిలో నిద్రించిన మామా, అల్లుడు అనుమానా స్పద రీతిలో శవాలై తేలడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.?కోకట్ గ్రామ సమీపంలోని సుమీత్, కు చెందిన స్టోన్ పాలిష్ యూనిట్ గదిలో మామా అల్లుళ్లు అబ్దుల్ లయాకత్ (45) గోరెప్ప (32) ఇద్దరూ కలిసి రాత్రి వేళ మద్యం సేవించి భోజనం చేశారు. అనంతరం ఒకే గదిలో నిద్రించారు. ఉదయం ఎంతసేపటికీ వారు గది నుంచి బయటకు రాకపోవడంతో అనుమానం వచ్చిన తోటి కార్మికులు లోపలికి వెళ్లి చూడగా అప్పటికే ఇద్దరూ విగతజీవులుగా పడి ఉన్నారు. మృతుల శరీరాలపై ఎలాంటి గాయాల ఆనవాళ్లు లేకపోవడంతో వీరి మరణానికి గల అసలు కారణాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నా యి.

రాత్రి వారు తీసుకున్న ఆహారం వికటించడం వల్ల ఈ దారుణం జరిగిందా లేదా ఇతరత్రా కారణాలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో స్థానికులు అనుమానాలు వ్యక్త ం చేస్తున్నారు. సమాచారం అందుకున్న యా లాల పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదే హాలను పరిశీలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు, మం ణానికి గల కారణాలను అంచనా వేసేందుకు మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నివేది క వచ్చిన తర్వాతే వీరి మృతికి సంబంధించి పూర్తి వివరాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు.

## భూ వివాదంలో పోలీసుల
# ఏకపక్ష వైఖరి

- ఏసీఈ టైర్స్ కంపెనీకి కొమ్ముకాస్తున్నారంటూ బాధితుడి ఆరోపణలు

**పూడూరు, ఆగస్టు 12 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** తనకు చెందిన విలువైన భూమిని ఏసిఈ టైర్స్ కంపెనీ అక్రమంగా ఆక్రమించుకుందని, ఈ విషయంలో న్యాయం చేయాల్సిన స్థానిక పోలీసు అధికారులు కంపెనీ యాజమాన్యానికి కొమ్ముకాస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పూడూరు మండలం సోమన్ గుర్తి గ్రామానికి చెందిన బాధితుడు జైదుపల్లి నర్సిములు తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ఆక్రమణపై పోలీసుల తీరుపై జిల్లా ఎస్పీకి ఆయన రాతపూర్వక ఫిర్యాదు అందజేశారు. బాధితుడు నర్సిములు తెలిపిన వివరాల



ప్రకారం.. వికారాబాద్ జిల్లా పూడూర్ మండలం సోమన్‌గుర్తి గ్రామంలోని తన సొంత భూమిలో సుమారు 0.30 గుంటల విస్తీర్ణాన్ని ఏసిఈ టైర్స్ కంపెనీ యాజ మాన్యం అక్రమంగా ఆక్రమించుకుంది. భూమిని తిరిగి స్వాధీనం చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ గత నెల రోజులుగా ఆయన వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో నిన్న సాయంత్రం విచారణ పేరుతో పరిగి సీఐ కొండల్ రెడ్డి, చన్‌గో ముల్ ఎస్సై భరత్ రెడ్డిలు తన పొలం వద్దకు వచ్చారు. విచారణకు వచ్చిన అధికారులు తనకు జరిగిన అన్యాయం గురించి పూర్తిగా తెలుసుకోకుండా, తాను చెప్పిన విషయాలను కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని బాధితుడు వాపోయారు. ఏసిఈ టైర్స్ కంపెనీ యాజమాన్యానికి పూర్తిస్థాయిలో అనుకూలంగా మాట్లాడుతూ.. పరిగి సీఐ కొండల్ రెడ్డి నన్ను తీవ్రంగా బెదిరించారని ఆరోపించారు. సీఐ ప్రవర్తన చూస్తే బాధితుడికి న్యాయం చేసే అధికారిలా కాకుండా, కంపెనీ తరఫున వకాల్తా పుచ్చుకున్న ఏజెంట్‌లా వ్యవహరించారని మండిపడ్డారు.

**ఉన్నతాధికారులతో స్వతంత్ర విచారణకు డిమాండ్**

గతంలో కూడా ఈ భూ వివాదంలో తనకు తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రస్తుతం జరిగిన విచారణలో సైతం స్థానిక పోలీసుల పక్షపాత ధోరణి స్పష్టంగా బయటపడిందని నర్సిములు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఈ వ్యవహారంలో పరిగి సీఐ, చన్‌గోముల్ ఎస్సైలపై తనకు నమ్మకం లేదని స్పష్టం చేశారు. వారిని పక్కన పెట్టి, ఇతర ఉన్నతాధికారులతో ఈ ఆక్రమణపై స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా పునర్విచారణ జరిపించాలని కోరారు. తన భూమిని ఆక్రమించిన ఏసిఈ టైర్స్ కంపెనీపై, అలాగే ఏకపక్షంగా వ్యవహ రించిన అధికారులపై తగిన చర్యలు తీసుకుని తనకు తక్షణమే న్యాయం చేయాలని ఎస్పీని డిమాండ్ చేశారు.

# బ్యాటరీ మెకానిక్ కూతురి ప్రతిభ



- నేషనల్ స్పోర్ట్స్ అకాడమీకి 'అక్షర శ్రీ' ఎంపిక
- హర్షం వ్యక్తం చేసిన స్థానికులు, క్రీడాభిమానులు

**పరిగి, ఆగస్టు 12 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** కృషి, పట్టుదల ఉంటే పేదరికం ప్రతిభకు అడ్డంకి కాదని నిరూపించింది పరిగికి చెందిన విద్యార్థిని అక్షర శ్రీ. ఒక సామాన్య కుటుంబంలో జన్మించి, క్రీడల్లో రాణిస్తూ నేడు జాతీయ స్థాయి స్పోర్ట్స్ అకాడమీకి ఎంపికై సత్తా చాటింది. వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలోని బాలాజీ నగర్ (కొడంగల్ చౌరస్తా) నివాసి, 'శ్రీ సాయి ఎలక్ట్రా నిక్స్' లో బ్యాటరీ మెకానిక్‌గా పనిచేసే విశ్వనాథ్ గౌడ్ కూతురు అక్షర శ్రీకి క్రీడల పట్ల ఉన్న మక్కువతో కష్టపడి చదివి, శిక్షణ పొందింది. మొదట స్టేట్ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపికైన ఈమె, అక్కడ ప్రతిభ ఆధారంగా ఉత్తమ శిక్షణ పొంది తాజాగా ప్రతిష్టాత్మక స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా అకాడమీ వారణాసి (సెంట్రల్ స్కూల్) కు ఎంపికైంది.

ఒక చిన్న స్థాయి చేతివృత్తిదారుని కూతురు జాతీయ స్థాయి సెంట్రల్ స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక కావడం పట్ల పరిగి పట్టణ వాసులు, స్థానిక నాయకులు, క్రీడాభిమా నులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ సంద ర్భంగా అక్షర శ్రీని, ఆమె తండ్రి విశ్వనాథ్ గౌడ్ ను పలు వురు అభినందనలు తెలిపారు. భావితరాలకు అక్షర శ్రీ ఆదర్శంగా నిలిచి ందని, భవి ష్యత్తులో దేశానికి మరిన్ని పతకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## సైబర్ నేరాల పట్ల
# అప్రమత్తంగా ఉండాలి

- మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు..
- అవగాహన కార్యక్రమంలో షీ టీం ఇన్చార్జ్ నర్సింలు

**కొడంగల్, ఆగస్టు 12 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** సైబర్ మోసాల పట్ల కార్మికులకు షీ టీం ఆధ్వర్యంలో అవగాహన కలిగించిన పరిగి షీ టీం ఇంచార్జ్ నర్సింలు, బృందం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశాల మేరకు, కొడంగల్ పట్టణంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల, గంజాయి, డ్రగ్స్, వంటి మాదక ద్రవ్యాలు, మహిళలపై జరుగుతున్న దాడులు, డ్రంక్ అండ్ డ్రైవ్, వంటి అంశాలపై షీ టీం కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా షీ టిం అధికారులు మాట్లాడుతూ.. విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణే ధ్యేయంగా సర్కారు వేర్వేరుగా షీటీం, భరోసా వ్యవస్థను అందుబాటు లోకి తీసుకువచ్చింది.






ఈ రెండింటి విధానాలు వేరైనా ఆడపడుచులకు భద్రత, న్యాయం, వైద్యంతో పాటు మానసిక ధైర్యాన్ని అందిస్తున్నాయి. ఆకతాయిల ఆగడాలు, వారి వికృత చేష్టలతో బాధపడుతున్నామని విద్యార్థినులు, యువతులు, మహిళలు ఫిర్యాదు చేస్తే షీటీం బృందాలు మఫ్టీలో రంగంలోకి దిగుతాయి. నిఘా పెట్టి ఆకతాయిలను వలపన్ని పట్టుకుంటారన్నారు. ప్రాంతం,టైమ్ ఇవన్నీ ఫిర్యాదులో తెలియజేస్తే పోలీసులే అన్నీ చూసుకుంటారు. ఆకతాయిల నుంచి భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తెలెత్తకుండా చర్యలు చేపడతమని ఆయన తెలిపారు.

**బాల్య వివాహాలు నేరం**

చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆడ పిల్లలు అనారోగ్యం పాలవుతారు. లైంగిక సంపర్కంతో బాటు, గర్భవతులు కావడం, హెచ్.ఐ.వి, రక్త హీనత సోకడానికీ, భగంధరమనే వ్యాధిరావడానికి అవకాశం ఎక్కువ ఉంది. ఈ బాలికలకు హోదా శక్తి, పరిణతి లేకపోవడం వలన గృహ హింసకు, లైంగిక వేధింపులకు గురవుతారు. బాల్య వివాహాలతో చదువు ఆగిపోవడం, వలన పేదరికాన్ని అనుభవించవలసి వస్తుంది. లేత వయస్సులో ప్రసూతి మరణాలు, శిశు మరణాలు అధిక శాతంలో సంభవిస్తాయి

**మత్తు పదార్థాలు హానికరం**

మత్తు పదార్థాలు, గంజాయి శరీరానికి హాని చేస్తుంది. జీవితాలను అంధకారంలోకి నెట్టి వేస్తాయని పేర్కొన్నారు. క్షణికవేశంలో చేసిన పొరపాట్లకు జీవితాంతం పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. గంజాయికి అలవాటుపడి మానుకోలేని పరిస్థితి ఉన్న వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్‌లో ఉచితంగా కౌన్సిలింగ్ అందిస్తారని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి, సాగు, విక్రయాలను చేస్తే పోలీ సులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం, సభ్యులు సావిత్రి, శోభా, పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఉపా ధ్యాయ బృందం, విద్యార్థు లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

**కాచిగూడ:** ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, భూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని అంబర్‌పేట ఎమెల్యే కాలేరు వెంకటేశ్ ఆరోపించారు. మంగళవారం కాచిగూడ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅ తిధిగా ఎమెల్యే కాలేరు వెంకటేశ్ హాజరై మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, దేశంలోనే అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టి మూడేండ్లు సమీపిస్తున్నా ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని,ఒక్క హామీని అమలు చేయకపోవడంతో ప్రజలు ఛీ కొడుతున్నారని పేదల కోసం సంక్షేమ పథకాలను చేపట్టిన బీఆర్ఎస్ పార్టీని రానున్న జీహెచ్ఎంసీ

# టీఆర్పీ పార్టీలో భారీ చేరికలు

- కండువా కప్పి పార్టీలో ఆహ్వానించిన తీన్మార్ మల్లన్న



**పరిగి, ఆగస్టు 12 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** కాంగ్రెస్‌కు చెందిన పలువురు సీనియర్ నాయకులు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరిక పరిగి నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) లో చేరారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బంధారపు నర్సయ్య గౌడ్, వికారాబాద్ జిల్లా పరిగి ఇంచార్జి అధ్యక్షులు గౌస్ పాషా ఆధ్వర్యంలో ఈ చేరికలు నిర్వహించారు. పార్టీలో చేరిన చాకలి శ్రీనివాస్, డి. అంజలయ్య, హాసన్ అలీ, కె. మహేష్, దీపక్, ఈటె కురుమయ్య తదితరులకు టీఆర్పీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం డి. అంజలయ్యను పరిగి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా, హాసన్ అలీని పరిగి నియోజకవర్గ మైనారిటీ ప్రెసిడెంట్‌గా నియమిస్తూ మల్లన్న చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.

**ఈ సందర్భంగా టీఆర్పీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ:**
"పరిగి నియోజకవర్గంలో టీఆర్పీని మరింత బలోపేతం చేయాలి. బహుజనులు, బీసీలు, మైనారిటీల రాజ్యాధికార సాధనే మన ప్రధాన లక్ష్యం. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, స్థానిక ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలి. కొత్తగా బాధ్యతలు చేపట్టిన నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ వికాసానికి కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.

**ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి బంధారపు నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ..**
వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో టీఆర్పీకి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది. కాంగ్రెస్, ఇతర పార్టీల సీనియర్ నాయకులు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై టీఆర్పీలోకి వస్తున్నారు. రాబోయే రోజుల్లో పరిగి నియోజకవర్గంలో పార్టీని మరింత బలంగా నిర్మించి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతాం" అని తెలిపారు.

**పరిగిఇంచార్జిఅధ్యక్షుడుగౌస్ పాషా మాట్లాడుతూ.**
పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మన పార్టీలో చేరడం టీఆర్పీ బలానికి నిదర్శనం.
కొత్తగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుంది. అందరం కలిసికట్టుగా పనిచేసి నియోజక వర్గంలో పార్టీ జెండాను ఎగరవేస్తాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

# పరిగి దోమ ఆలయ భూముల
## పరిరక్షణకు బిజెపి డిమాండ్

- దేవాలయ భూముల అక్రమాలపై స్పందించని ఎమ్మెల్యే
- సీఎం సొంత జిల్లాలోనే వందల కోట్ల దేవుడి మాన్యాలు అన్యాక్రాంతం
- పరిగి బిజెపి నేత ముకుంద నాగేశ్వర్



**పరిగి, ఆగస్టు 12 ( తెలంగాణ డైలి న్యూస్ ) :** దేవాలయ భూముల అక్రమాలపై ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి తీరుపై బిజెపి నేత ముకుంద నాగేశ్వర్ తీవ్ర ఆగ్రహం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే వందల కోట్ల విలువైన దేవుడి మాన్యాలు ఆక్రమణకు గురవుతుంటే ప్రభుత్వం ఎందుకు రక్షించడం లేదు ఆక్రమణదారులను ఎందుకు శిక్షించడం లేదని బిజెపి నాయకులు ముకు ంద నాగేశ్వర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక పరిగి నియోజకవర్గంలోని దోమ మండలం, దొంగ ఎనికేపల్లి గ్రామంలో ఉన్న పురాతన సంజీవ స్వామి దేవాలయ భూములు అన్యాక్రాంతం కావడంపై ఆయన ప్రభుత్వం, అధికార కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎమ్మెల్యే తీరును తీవ్రంగా తప్పుపట్టారు. దేవాలయ భూముల ఆక్రమణపై ప్రధాన పత్రికల్లో వార్తలు వచ్చి ఐదు నెలలు దాటు తున్నా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపో వడం విచారకరమన్నారు. కళ్ళు మూసుకుని పిల్లి పాలు తాగుతున్న ట్లుగా వ్యవహరిస్తే భవిష్యత్తులో ప్రజలు అధికారాన్ని ఊడగొట్ట డం ఖాయమని హెచ్చరించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి, భూభారతి రికా ర్డుల్లోని దేవాలయ భూముల సర్వే నంబర్లను పరిశీ లిస్తే ఆక్రమణదారులు ఎవరో క్షణాల్లో తేలిపో తుందని, అయినప్పటికీ చర్యలు తీసు కోకపో వడం వెనుక కాంగ్రెస్, బిఆర్ఎస్ నేత ల హస్తం ఉందేమోనన్న అనుమానాలు ప్రజ ల్లో వ్యక్తమవుతున్నాయని ఆరోపించారు.
హైదరాబాద్‌లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు 'హైడ్రా'ను ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి, తన సొంత జిల్లాలో కోట్లాది రూపాయల విలువైన దేవాలయ భూములు కబ్జా అవుతుంటే ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో దేవా లయాల అభివృద్ధికి వందల కోట్లు కేటాయి స్తున్న సీఎం, పక్కనే ఉన్న పరిగి నియో జకవర్గం లోని పురాతన ఆలయాల పరిరక్ష ణను ఎందుకు విస్మరిస్తున్నారని నిలదీశారు. అయోధ్య రామాలయ హుండీ వ్యవహారంపై ఇతర రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించే తెలం గాణ పాలకులు, తమ సొంత జిల్లాలో జరుగు తున్న దేవుడి భూముల అక్రమాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి సంజీవ స్వామి ఆలయ భూములను అన్యా క్రాంతం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే, సంజీవ స్వామి ఆలయ అభివృద్ధికి 10 కోట్ల రూపాయల నిధులు కేటా యించాలని, పరిగి పట్టణంలోని అతి పురాతన వేణుగోపా లస్వామి ఆలయ భూములను రక్షించి, ఆ ఆలయ అభివృద్ధికి కూడా 10 కోట్ల రూపా యలు మంజూరు చేయాలని ముకుంద నాగేశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వైన్ తాగే వారిలో రక్తనాళాల్లో తగ్గిన
## కొవ్వు నిల్వల అధ్యయనంలో వెల్లడి



మధుమేహంతో బాధపడుతున్నవారిలో గుండె సంబంధిత సమస్యల ముప్పు ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా రక్తనాళాల్లో కొవ్వు, ఇతర పదార్థాలు పేరుకుపోయి ప్లాక్ ఏర్పడటం వల్ల రక్తప్రసరణకు ఆటంకం కలుగుంది. అయితే వైన్‌ను పరిమిత మోతాదులో తీసుకోవడం వల్ల కొంతమంది మధుమేహుల్లో రక్తనాళాల్లో పేరుకుపోయిన ప్లాక్ కొంతవరకు తగ్గే అవకాశం ఉంటుందని ఒక అధ్యయనం సూచించింది. యురోపియన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనంలో, రక్తనాళాల్లో ఇప్పటికే ప్లాక్ ఉన్న మధుమేహ బాధితులను పరిశీలించారు. అధ్యయనం ప్రారంభంలో రక్తనాళాల్లో ఎక్కువగా ప్లాక్ ఉన్నవారిలో, రెండు సంవత్సరాల తర్వాత ఈ పేరుకుపోయిన పదార్థాల్లో స్వల్పమైనప్పటికీ గణనీయమైన తగ్గుదల కనిపించింది.

**2 ఏళ్ల తరువాత తేడాలు..**
అయితే రెండు సంవత్సరాల తర్వాత అల్ట్రాసౌండ్ పరీక్షల్లో పాల్గొన్నవారి రక్తనాళాల్లో ప్లాక్ గణనీయంగా పెరిగినట్లు కనిపించలేదు. వారు వైన్ తీసుకున్నా, తీసుకోకపోయినా ఈ విషయంలో పెద్దగా తేడా కనిపించలేదు. అయితే అధ్యయనం ప్రారంభంలో రక్తనాళాల్లో ఎక్కువ మొత్తంలో ప్లాక్ ఉన్నవారిలో మాత్రం అధ్యయనం ముగిసే సమయానికి ఈ నిక్షేపాలు కొంత తగ్గినట్లు గుర్తించారు. మధుమేహంతోపాటు రక్తపోటు, అధిక కొలెస్ట్రాల్, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వంటి కార్డియో-మెటబాలిక్ సమస్యలు గుండె జబ్బులు, స్ట్రోక్ వంటి సమస్యలు వచ్చే అవకాశాన్ని పెంచుతాయని పరిశోధకులు పేర్కొన్నారు. రక్తనాళాల్లో ప్లాక్ పేరుకుపోవడం కూడా ఇలాంటి ప్రమాద కారకాలలో ఒకటిగా ఉంటుంది. గతంలో నిర్వహించిన కొన్ని పరిశోధనలు కూడా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులు వైన్‌ను పరిమితంగా తీసుకోవడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ముప్పు తక్కువగా ఉండే అవకాశం ఉంటుందని సూచించాయి. అయితే దీనిని వైన్ తాగడం ఆరోగ్యానికి తప్పనిసరిగా మంచిదనే అర్థంలో తీసుకోకూడదు.

**ప్రమాదాలు కూడా ఉంటాయి..**
మద్యం వల్ల కొన్ని సందర్భాల్లో ప్రయోజనం ఉంటుందని కనిపించినప్పటికీ, దానికి అనేక ఇతర ఆరోగ్యపరమైన ప్రమాదాలు కూడా ఉన్నాయి. గుండె సంబంధిత వ్యాధుల ముప్పు తగ్గే అవకాశంతోపాటు, గుండె లయలో మార్పులు ఏర్పడి స్ట్రోక్‌కు దారితీసే ప్రమాదం కూడా ఉంటుంది. అందువల్ల వైన్‌ను ఆరోగ్యాన్ని మెరుగుపరిచే మార్గంగా భావించి అలవాటుగా మార్చుకోవడం సరికాదు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడంతోపాటు ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేయడం ఆరోగ్యాన్ని కాపాడుకో వడంలో కీలకమని నిపుణులు సూచిస్తున్నారు. మద్యం తీసుకోవడం వ్యక్తిగత ఎంపిక అయినప్పటికీ, దాన్ని క్రమం తప్పకుండా తీసుకునే అలవాటుగా తెలియజేస్తున్నారు.

# వైట్ టీ అంటే ఏమిటి దీంతో ఎలాంటి
## లాభాలు కలుగుతాయి దీని చరిత్ర ఏమిటి



ఒకప్పుడు భారతీయ ఇళ్లలో టీ అంటే ఎక్కువగా మసాలా చాయ్ మాత్రమే గుర్తొచ్చేది. అయితే ఆరోగ్యంపై అవగాహన పెరగడంతోపాటు ఆరోగ్యకరమైన ఆహారం, పానీయాల వైపు ప్రజల ఆసక్తి పెరుగుతోంది. దీంతో గ్రీన్ టీ, హెర్బల్ టీ వంటి వివిధ రకాల టీలు క్రమంగా ఇళ్లలోకి చేరుతున్నాయి. వీటిలో ఇటీవల వైట్ టీ కూడా ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది. అసలు వైట్ టీ అంటే ఏమిటి? ఇది నిజంగానే తెల్లగా ఉంటుందాదీని ప్రత్యేకత ఏమిటో పోషకాహార నిపుణులు వివరిస్తున్నారు. వైట్ టీని టీ మొక్క జాతి కామెలియా సినెన్సిస్‌కు చెందిన కొత్త ఆకులు, మొగ్గలతో తయారు చేస్తారు. కొన్ని రకాల వైట్ టీలలో పూర్తిగా చిన్న వయసున్న మొగ్గలను మాత్రమే ఉపయోగిస్తారు. ఆకులను కోసిన తర్వాత వాటిని ఎండలో ఆరబెడతారు. ఈ ప్రక్రియలో క్యాటెచిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా నిల్వ ఉంటాయి. తయారైన వైట్ టీ సాధారణంగా లేత పసుపు రంగులో ఉంటుంది. ఇందులో పండ్లలాంటి రుచి ఉండటంతో పాటు కొన్ని రకాలలో పూల సువాసన కూడా వస్తుంది.

**సున్నితంగా తయారీ ప్రక్రియ..**
ఇతర టీలతో పోలిస్తే వైట్ టీ తయారీ ప్రక్రియ చాలా సున్నితంగా ఉంటుంది. టీ మొక్కపై ఉండే చిన్న, లేత ఆకులు, మొగ్గలను చేతితో సేకరించి, కోసిన వెంటనే వాటిని వాడిపోయేలా చేసి గాలిలో ఆరబెడతారు. ఆక్సీకరణ ప్రక్రియను కూడా చాలా నియంత్రితంగా నిర్వహిస్తారు. అందుకే వైట్ టీ రుచి ఇతర టీలతో పోలిస్తే మరింత సున్నితంగా, మృదువుగా ఉంటుంది. వైట్ టీ చరిత్ర కూడా చాలా పురాతనమైనదే. చైనాలోని టాంగ్ రాజవంశ కాలం నుంచే వైట్ టీకి సంబంధించిన ప్రస్తావనలు కనిపిస్తాయి. అప్పట్లో దీనిని కేకుల రూపంలో తయారు చేసి మట్టి పాత్రల్లో మరిగించి తాగేవారు. ఆ తర్వాత సాంగ్ రాజవంశ కాలంలో వైట్ టీకి మరింత ప్రాచుర్యం లభించింది. అప్పట్లో దీనిని చక్రవర్తి, రాజకుటుంబానికి చెందిన ప్రముఖుల కోసం ప్రత్యేకంగా ఉంచేవారని చారిత్రక కథనాలు చెబుతున్నాయి. టీ మొక్కలోని అత్యంత చిన్న మొగ్గలతో తయారయ్యే టీ రుచి మృదువుగా ఉండటంతో పాటు పసుపు-ఆకుపచ్చ రంగులో కనిపించేది. నల్ల టీతో పోలిస్తే ఇది మరింత నాణ్యమైనదిగా భావించేవారు. పురాతన చైనాలో వైట్ టీని మొదట్లో పొడి రూపంలో ఉపయోగించి సిరామిక్ గిన్నెల్లో కలిపి తాగేవారు. కాలక్రమేణా ఈ పద్ధతి మారి, వదులుగా ఉండే ఆకుల రూపంలోని వైట్ టీ వినియోగంలోకి వచ్చింది.

**చైనాకు చెందినదా..?**
క్రీ.శ. 1107 ప్రాంతానికి చెందిన ఒక పురాతన చైనా పత్రంలో అప్పటి చక్రవర్తి హుయి జాంగ్ టీ గురించి వివరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ట్రీటైజ్ ఆన్ టీగా పిలవబడే ఆ పత్రంలో ఆయన బై చా గురించి ప్రస్తావించారు. బై అంటే తెలుపు, చా అంటే టీ అని అర్థం. ఇది వైట్ టీని పోలిన ప్రాసెస్ చేయని టీకి సంబంధించిన తొలి చారిత్రక ప్రస్తావనల్లో ఒకటిగా భావిస్తారు. వైట్ టీ ధర ఇతర టీల కంటే ఎక్కువగా ఉండటానికి దాని తయారీ విధానమే ప్రధాన కారణం. వైట్ టీ ఆకులపై ఉండే సన్నని తెల్లని పెకో వెంట్రుకల కారణంగానే దీనికి వైట్ టీ అనే పేరు వచ్చిందని చెబుతారు. అలాగే టీ తయారైన తర్వాత కనిపించే లేత పసుపు-ఆకుపచ్చ రంగు కూడా దీనికి ప్రత్యేకతను ఇస్తుంది. వైట్ టీ తయారీలో కేవలం చిన్న వయసున్న మొగ్గలు, లేత ఆకులను మాత్రమే ఉపయోగిస్తారు. వీటిని సేకరించడానికి ఎక్కువ సమయం పడుతుంది. ఉత్పత్తి పరిమితంగా ఉండటంతో ధర కూడా ఎక్కువగా ఉంటుంది. కోత తర్వాత ఆకులపై ఉన్న సన్నని తెల్లని వెంట్రుకలు దెబ్బతినకుండా వాటిని చాలా జాగ్రత్తగా నిర్వహించాలి. అంతేకాకుండా ఏడాదిలో మొదటి కోతకు చెందిన ఆకులకు డిమాండ్ ఎక్కువగా ఉండటంతో వాటి ధర మరింత పెరుగుతుంది. వైట్ టీలో వైట్ పియోనీ, సిల్వర్ నీడిల్ అనే రెండు రకాలు ఎక్కువగా ప్రాచుర్యంలో ఉన్నాయి. వీటిలో సిల్వర్ నీడిల్ అత్యంత ఖరీదైన వైట్ టీలలో ఒకటిగా ఉంది. టీ మొక్క కాండంపై ఉండే ఒక్కో చిన్న మొగ్గను మాత్రమే ఉపయోగించి దీనిని తయారు చేస్తారు. ఎండబెట్టిన తర్వాత ఆ మొగ్గలు వెండి సూదుల్లా కనిపించడం వల్ల దీనికి సిల్వర్ నీడిల్ అనే పేరు వచ్చింది.

**తేడా ఏమిటి..**
వైట్ పియోనీ, సిల్వర్ నీడిల్ మధ్య కూడా ప్రత్యేకమైన తేడా ఉంది. క్వింగ్ రాజవంశ కాలంలో ఫుజియాన్ ప్రాంతంలో పెరిగే టీ మొక్కల చిన్న మొగ్గలతో వైట్ పియోనీని తయారు చేసేవారని చెబుతారు. 18వ శతాబ్దం మధ్యకాలంలో అదే ప్రాంతంలో ఫుడింగ్ అనే కొత్త రకం టీ మొక్కను గుర్తించారు. దీనికి పెద్ద మొగ్గలు, బలమైన సువాసన ఉండటంతో వాటిని సిల్వర్ నీడిల్ వైట్ టీ తయారీలో ఉపయోగించడం ప్రారంభించారు. సిల్వర్ నీడిల్ టీ మొగ్గలను ప్రధానంగా ఎండలో ఆరబెట్టడం వల్ల వాటి సహజ రుచి ఎక్కువగా నిలిచి ఉంటుందని చెబుతారు. 18వ శతాబ్దం చివరి నాటికి సిల్వర్ నీడిల్ వైట్ టీకి మంచి ఆదరణ లభించింది. అనంతరం ఇది ఆసియాలోని పొరుగు దేశాలతోపాటు పాశ్చాత్య దేశాలకు కూడా ఎగుమతి కావడం ప్రారంభమైంది. సిల్వర్ నీడిల్ వైట్ టీలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండటంతోపాటు కెఫీన్ పరిమాణం తక్కువగా ఉంటుంది. అయితే ఇది అరుదుగా లభించడం, పరిమితంగా ఉత్పత్తి కావడం, సేకరించడానికి ఎక్కువ సమయం పట్టడం, రుచి మరింత సున్నితంగా ఉండటం వంటి కారణాలతో ధర ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఏడాదిలో మొదటి కోతకు చెందిన టీ ఆకులతో తయారు చేసే సిల్వర్ నీడిల్‌కు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది.

# బోనమెత్తి నిరుద్యోగుల వినూత్న నిరసన




అధికారంలోకి వచ్చిన వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం.. 2 లక్షల ఉద్యోగా లను భర్తీ చేస్తామంటూ అలవికానీ హామీలు ఇచ్చి గద్దెనక్కిన రేవంత్ సర్కార్ హామీలను నెలవేర్చకపోవడంపై ఇప్పటికే నిరుద్యోగులు దశలవారిగా ఆందోళనలు నిర్వహించారని తెలిసిందే. తాజాగా నిరుద్యోగులు మరోసారి రోడ్డెక్కారు. ఈ సారి వినూత్నంగా నిరసన తెలియచేశారు. పోలీస్ ఉద్యోగాల్లో వయోపరి మితి పెంచాలని, ఉద్యోగ నోటిఫికేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ అమ్మాయిలు బోనమెత్తారు. దిల్ సుఖ్ నగర్ రోడ్లపై అమ్మా యిలు ఓ వైపు బోనమొత్తగా.. మరోవైపు యువకులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీ నిర్వ హించారు. పోలీస్ ఉద్యోగాల వయోపరి మితి 4 ఏండ్లకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. కానిస్టేబుల్ ఉద్యోగాలకు వయోప రిమితిని 36 ఏండ్లు, ఎస్ఐ ఉద్యోగాలకు వయో పరిమితి 38కి పెంచాలని, 87వ జీవో సవరి ంచాలని డిమాండ్ చేశారు.

# చలివాగు నుంచి సాగు నీరందించాలి రైతులతో కలిసి మాజీ
## ఎమ్మెల్యే గండ్ర ధర్నా గంటపాటు స్తంభించిన రాకపోకలు



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా:** చలివాగు ప్రాజెక్టు నుంచి రైతులకు సాగు నీరందించాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ మండలంలో గల రూపిరెడ్డిపల్లి వద్ద పరకాల జాతీయ రహదారిపై భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. చలివాగు ప్రాజెక్టు నుంచి వెంటనే రైతులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం ప్రారంభమై రెండు నెలలు పూర్తయిన ఇప్పటి వరకు చలివాగు ప్రాజెక్టుకు సాగునీరు అందించకపోవడంతో రైతులు వరినారు సాగు చేయలేని దుస్థితి నెలకొందని, వందలాది మంది రైతులు సాగునీటి కోసం తండ్లాడుతున్నారన్నారు.

ఇప్పటికైనా ఈ కసాయి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల బాధలు తెలుసుకొని వెంటనే రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.జాతీయ రహదారిపై రైతులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించడంతో సుమారు గంటపాటు రాక పోకలు స్తంభించిపోయాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టపగలే మట్టి దందా యంత్రాలతో యథేచ్ఛగా
## తవ్వకాలు మామూళ్ల మత్తులో అధికారులు



**మాగనూరు:** నారాయణపేట జిల్లా మాగనూరు మండల పరిధిలోని నల్లగట్టు శివారులో పట్టపగలే భారీ యంత్రాలతో మట్టి తవ్వకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎక్స్‌కవేటర్లతో మట్టిని తవ్వి టిప్పర్లలో తరలిస్తున్న దృశ్యాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మట్టి తవ్వకాలకు సంబంధిత శాఖల నుంచి అనుమతులు తీసుకున్నారా తవ్విన మట్టిని తరలించేందుకు రవాణా అనుమతులు ఉన్నాయా అనే అంశాలను అధికారులు పరిశీలించాల్సి ఉందని స్థానికులు కోరుతున్నారు. మైనర్ మినరల్స్ తవ్వకం, రవాణా, అక్రమ క్వారీయింగ్‌ను అరికట్టాల్సిన బాధ్యత మైనింగ్ శాఖపై ఉందని వారు గుర్తుచేస్తున్నారుగత కొన్ని నెలలుగా మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాల్లో రెవెన్యూ, మైనింగ్, పోలీసు అధికారులు తనిఖీలు నిర్వహించాల్సి ఉన్నప్పటికీ ఎలాంటి అడ్డంకులు లేకుండా ఎక్స్‌కవేటర్లు, టిప్పర్లు తిరుగుతుండటంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకుండానే ఇంత బహిరంగంగా తవ్వకాలు ఎలా కొనసాగుతున్నాయని ప్రశ్నిస్తున్నారు.

**భారీ గోతులతో ప్రమాదం**

అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా మట్టి తవ్వకాలు చేపడితే భూమి స్వరూపం దెబ్బతినడంతోపాటు భారీ గోతులు ఏర్పడి వర్షాకాలంలో ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణంపై పడే ప్రభావాన్ని కూడా అధికారులు పరిశీలించాలని కోరుతున్నారు.

మట్టి తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా అనే విషయంపై కృష్ణ తహసీల్దార్ శ్రీనివాసులను వివరణ కోరగా.. ప్రస్తుతం మూడు రోజుల సెలవులు ఉన్నాయని, ఇప్పటి వరకు ఎవరికీ మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. దీంతో నల్లగట్టు శివారులో జరుగుతున్న తవ్వకాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి కేసులో
## నలుగురి అరెస్ట్ నార్సింగి ఎస్ఐ




**హైదరాబాద్:** హైదర్ షాకోట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్ మృతి కేసులో నలుగురిని అరెస్ట్ చేశామని నార్సింగి ఇన్‌స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి వెల్లడించారు. ఈ ప్రమాదానికి కారణమైన కారు ఓనర్ శంషాబాద్‌కు చెందిన క్రాంతి గౌడ్‌గా గుర్తించినట్లు తెలిపారు. మంగళవారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఆయన మాట్లాడుతూ.. హైదర్ షా కోటలోని తన అత్తగారింటికి బోనాల పండుగ సందర్భంగా అతడు వచ్చారని చెప్పారు. తన బావమరిది వికాస్ గౌడ్‌తో కలిసి పార్టీ చేసుకున్నారని అన్నారు. అనంతరం తెల్లవారుజామున టిఫిన్ చేద్దామని లంగర్ హౌస్ వైపు వారంతా కారులో అతి వేగంగా బయలుదేరారని పేర్కొన్నారు.ఆ క్రమంలోనే రిటైర్డ్ ఆర్మీ జవాన్ రవీందర్‌తోపాటు బైక్‌ను కారుతో ఢీకొట్టారని తెలిపారు. అయితే రవీందర్ అక్కడికక్కడే మరణించగా.. బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారని చెప్పారు. ఈ కేసులో పట్టుబడిన నలుగురికి బ్రీత్ అనలైజర్ టెస్ట్ చేశామన్నారు. వీరంతా మద్యం సేవించినట్లు నిర్ధారణ అయిందన్నారు. అలాగే వీరికి డ్రగ్స్ పరీక్షలు కూడా నిర్వహించగా.. నెగిటివ్ వచ్చిందని పేర్కొన్నారు. ఈ ప్రమాదానికి కారణమైన వీరిపై 204 పార్ట్ 4 ఐపీసీతోపాటు మోటార్ వెహికల్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి అమాయకుల ప్రాణాలు తీయొద్దని ప్రజలకు నార్సింగ్ ఇన్‌స్పెక్టర్ విజ్ఞప్తి చేశారు.

సోమవారం తెల్లవారుజామున హైదర్ షాకోట్ ఎస్ఎంపీ స్కూల్ సమీపంలో మహేంద్ర ఎస్‌యూవీ 350 కారు బీభత్సం సృష్టించింది. రోడ్డు పక్కన వెళ్తున్న పాదచారులపైకి కారు దూసుకెళ్లింది. ఈ ఘటనలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి రవీందర్ గాలిలోకి ఎగిరిపడి అక్కడికక్కడే మరణించారు. అనంతరం బైక్ మీదకు కారు వెళ్లింది. ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆ తర్వాత కారులో వారంతా పరారీ అవుదామనుకున్నారు. కానీ కారు ముందుకు కదల్లేదు. దీంతో కారు వదిలి వారంతా అక్కడి నుంచి పరారైయ్యారు.

ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరున్నారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. రవీంద్ర మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలోని సీసీ టీవీ కెమెరాలను జల్లెడ పట్టిన పోలీసులు.. నిందితులను అరెస్ట్ చేశారు. కారు రాంగ్ రూట్‌లో రావడంతోపాటు వారంతా మద్యం తాగి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# గుడిమల్కాపూర్‌లో బాలుడిపై తండ్రి దాడి ఘటన
## చికిత్స పొందుతూ చిన్నారి మృతి



**హైదరాబాద్ :** గుడిమల్కాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కన్నతండ్రి దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న నాలుగేళ్ల బాలుడు మృతి చెందాడు. ఇటీవల పీవీ నరసింహారావు ఎక్స్‌ప్రెస్‌వే పిల్లర్ నంబర్ 104 సమీపంలో తండ్రి సల్మాన్.. కన్న కొడుకు అర్మాన్‌ను పిల్లర్‌కు గుద్ది నేల మీద పడేశాడు. ఆపై డీసీఎం వాహనం కిందకు తోసేందుకు ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు.. బాలుడిని హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు.భార్యాభర్తల మధ్య గొడవ కారణంగా కొడుకు పట్ల తండ్రి ఇంతటి దారుణానికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ బాలుడు అర్మాన్ మృతిచెందాడు. భార్యతో గొడవ జరుగుతున్న సమయంలో బాలుడిపై దాడి చేసినట్లు సమాచారం. బాలుడి మృతితో హత్య కేసుగా మారుస్తూ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఇప్పటికే నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## తెలంగాణలో తగ్గుతున్న
# ప్రభుత్వ స్కూళ్ల సంఖ్య

**హైదరాబాద్:** తెలంగాణలో ప్రభుత్వ స్కూళ్ల సంఖ్య క్రమంగా తగ్గుతున్నది. గడిచిన ఏడాదితో పోలిస్తే.. 2025-26 సంవత్సరంలో 1969 ప్రభుత్వ స్కూళ్లు మూతపడ్డాయి. మరో వైపు ప్రైవేటు స్కూళ్ల సంఖ్య మాత్రం రాష్ట్రంలో పెరుగుతున్నట్లు తెలిసింది. ఇదే వార్షిక సంవత్సరంలో రాష్ట్రంలో 771 ప్రైవేటు స్కూళ్ల సంఖ్య పెరిగినట్లు విద్యాశాఖకు చెందిన యునిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ ప్లస్ డేటా ద్వారా వెల్లడైంది. గత పదేళ్లలో తెలంగాణలో యూడీఐఎస్ఈ ప్లస్ డేటా ప్రకారం ప్రైవేటు స్కూళ్ల సంఖ్య 41 శాతం పెరిగింది. వీటిల్లో విద్యార్థుల ఎన్‌రోల్మెంట్ 64.5 శాతంగా ఉన్నట్లు తెలిసింది.


మరో వైపు ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల నమోదు ప్రక్రియ క్షీణించింది. ఎన్‌రోల్మెంట్ 8 శాతం తగ్గినట్లు డేటా ప్రకారం తెలుస్తోంది. ప్రైవేటు స్కూళ్లు పేరెంట్స్, విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. మూతపడినట్లు తెలుస్తోంది.

# పూడ్చిపెట్టిన పసికందు మృతదేహం
## మాయం పోలీసుల విచారణ




**హైదరాబాద్:** నగరంలోని పంజాగుట్ట శ్మశాన వాటికలో పసికందు మృతదేహం మాయం కలకలం రేపుతోంది. శ్మశానవాటికలో పూడ్చిపెట్టిన ఆరు నెలల పసికందు మృతదేహం అదృశ్యమైంది. చార్మినార్ ఘాన్సీబజార్‌కు చెందిన దంపతులకు ఆరు నెలల క్రితం కవలలు పుట్టారు. అనారోగ్యంతో బాధపడుతున్న కవలలకు బంజారాహిల్స్‌లోని ఓ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స అందించారు. అయితే చికిత్స పొందుతూ గత శనివారం ఓ పసికందు మృతి చెందింది. దీంతో కుటుంబసభ్యులు.. పంజాగుట్ట హిందూ శ్మశానవాటికలో మృతదేహాన్ని ఖననం చేశారు. మరో చిన్నారి కూడా ఆదివారం రాత్రి చికిత్స పొందుతూ మృతిచెందింది.నిన్న రెండో పసికందు అంత్యక్రియల కోసం కుటుంబసభ్యులు శ్మశానవాటికకు వచ్చారు. ఈ క్రమంలో మొదటి చిన్నారిని పూడ్చిన ప్రాంతంలో గుంత తీసి ఉండటాన్ని గుర్తించారు. గోతిలో మృతదేహం కనిపించకపోవడంతో కుటుంబసభ్యులు షాక్‌కు గురయ్యారు. రెండో పసికందు అంత్యక్రియలు నిర్వహించిన అనంతరం.. ఈ వ్యవహారంపై బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. శ్మశానవాటిక కాటికాపరులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే ఈ విషయాన్ని బంజారాహిల్స్ పోలీసులు గోప్యంగా ఉంచడం చర్చనీయాంశంగా మారింది.

# జీఆర్ఎంబీలో జరిగే మీటింగ్‌ను బాయ్‌కాట్
## చేయకపోతే జలసౌధను ముట్టడిస్తాం కేటీఆర్



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆనాడు కేసీఆర్ నాయకత్వంలో 7 ప్రాజెక్టులకు అనుమతిచ్చిందే మీ కేంద్ర ప్రభుత్వం.. 7 ప్రాజెక్టులకు ఆనాడు మేము కష్టపడి అనుమతులు సాధించిన తర్వాత ఇవాళ అనుమతులు రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పట్టుబడితే జీఆర్ఎంబీ ఎజెండాలో పెట్టారు. మీకు రేషం, పౌరుషం ఉంటే ఆ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయండి.. అని తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ విషయమై కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అసలు బీజేపీ సిగ్గుంటే మీరిచ్చిన అనుమతులు మీరురద్దు చేయాలని మీ పార్ట్‌నర్ ఎవరైతే అడుగుతున్నారో.. ఎందుకు రద్దు చేయాలని వారిని ప్రశ్నించండి.. కేంద్ర ప్రభుత్వమే అనుమతిచ్చి కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉండే జీఆర్ఎంబీని రద్దు చేయాలని అజెండాలో పెడుతుంటే సిగ్గులేకుండా మాట్లాడటానికి బీజేపీవాళ్లకు ఏరకంగా మనసు వస్తుందో.. ఏ రకంగా నోరు వస్తుందో నాకైతే అర్థం కావడం లేదు. నీళ్లు, నిధులు, నియామకాలు.. వీటి ఆధారంగా జరిగిన ఉద్యమమే తెలంగాణ ఉద్యమం. అలాంటి ఉద్యమంలో మేం రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా బ్రహ్మాండంగా రాష్ట్రం సాధించిన తర్వాత ఒక్కో నీటి బొట్టును ఒడిసి పట్టి తెలంగాణ బీడు భూములకు మలిపే ప్రయత్నం చేసినం.అది కాళేశ్వరం, సీతారామ, పాలమూరు-రంగారెడ్డి అయితేనేమీ.. ఇంకా చనాకా-కొరాట లాంటి చిన్న ప్రాజెక్టులు చాలా ఉన్నాయి. అలాంటి అన్నీ ప్రాజెక్టులు వాటితోపాటు మిషన్‌కాకతీయ ప్రాజెక్టులన్నీ చేసి తెలంగాణ నీటి వనరులకు పెద్ద ఎత్తున న్యాయం జరిగే విధంగా, నీటి వనరులను కాపాడుకునే విధంగా మేం ప్రయత్నం చేశాం. అందులో భాగంగా అనుమతులు తెచ్చాం. ఇవాళ ఆ అనుమతులన్నింటిని తుంగలో తొక్కుతం. మా చెప్పు చేతల్లో కేంద్రప్రభుత్వం ఉంది.. కేంద్రం జుట్టు నా చేతుల్లో ఉంది కాబట్టి నేను ఆడించినట్టే ఆడాలని చంద్రబాబు నాయుడు అనుకుంటే పోరాటం చేసేందుకు మేం సిద్దంగా ఉన్నామన్నారు.చంద్రబాబునాయుడుకు, ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా. మా నాయకుడు కేసీఆర్ బేసిన్లు లేవు.. బేషజాలు లేవు నీళ్లు వాడుకుందామని ఎప్పుడో చెప్పారు. కానీ మా కడుపు కొట్టి మా ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేస్తామంటే ఊరుకోం. మీరు పోలవరం కట్టుకుంటే మేమేం అనలేదు కదా.. మీరు పట్టి సీమ నీళ్లు లిఫ్ట్ చేసుకుంటుంటే మేమేం అనలేదు. మాకొచ్చిన అనుమతులను చెడగొట్టకండి అని మేం అంటున్నం. కేంద్రప్రభుత్వం నా చెప్పుచేతల్లో ఉంది.. నేను ఆడిచ్చినట్టు ఆడే చెంచాగాడు తెలంగాణ ముఖ్యమంత్రి ఇక్కడున్నడు కదా.. అని అనుకుంటే తెలంగాణ రైతుల తరపున పోరాటమ చేసేందుకు మేం సిద్దంగా ఉన్నామన్నారు. జలసౌధలో జరిగే మీటింగ్‌ను రాష్ట్ర ప్రభుత్వం బాయ్‌కాట్ చేయకపోతే.. ఎజెండా మార్చి ఈ 7 ప్రాజెక్టుల అనుమతులను రద్దు చేసే అంశాలను తొలగించకపోతే తెలంగాణలో తప్పకుండా జల ఉద్యమం నిర్మాణం చేస్తామని చెప్పాం. ఆ రోజు జలసౌధను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# బాల్టిమోర్‌లో ఘనంగా
## ముగిసిన ఆటా మహాసభలు



**బాల్టిమోర్ :** అమెరికన్ తెలుగు అసోసియేషన్ 19వ మహాసభలు, యువజన సదస్సు దిగ్విజయంగా ముగిశాయి. అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం, బాల్టిమోర్ కన్వెన్షన్ సెంటర్‌లో మూడు రోజుల పాటు (జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు) ఘనంగా జరిగాయి. ఉత్తర అమెరికాలోని వివిధ రాష్ట్రాల నుంచే కాకుండా ప్రపంచ నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చిన తెలుగు ప్రజలతో బాల్టిమోర్ నగరం ఒక మినీ తెలుగు సీమను తలపించింది. తెలుగు భాషాభిమానం, సామాజిక ఐక్యత, ఆర్థిక పురోగతి, భావితరాల చైతన్యానికి ప్రతీకగా నిలిచిన ఈ మహాసభలు 'సూపర్ డూపర్ హిట్' అని ఈ సమావేశాలకు హాజరైన ప్రతినిధులు అభివర్ణించారు. ఆటా చరిత్రలోనే ఈ వేడుకలు ఒక చిరస్మరణీయ మైలురాయిగా నిలిచాయని వక్తలు కొనియాడారు.

ఈ మహాసభలకు అమెరికా జాతీయ రాజకీయ దిగ్గజాలతో పాటు భారతదేశానికి చెందిన ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మేరీల్యాండ్ గవర్నర్ వెస్‌మూర్ మాట్లాడుతూ.. మేరీల్యాండ్, అమెరికా సమగ్ర అభివృద్ధిలో తెలుగు ప్రవాసుల పాత్రను కొనియాడారు. సాంకేతికత, వైద్యం, విద్య, వ్యాపారం, పౌర సేవల్లో తెలుగు వారి నిబద్ధతను అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మేరీల్యాండ్ లెఫ్టినెంట్ గవర్నర్ అరుణా మిల్లర్ మాట్లాడుతూ.. పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ద్వారా అమెరికన్ సమాజంలో ఉన్నత అవకాశాలను సాధించవచ్చని సూచించారు.

వర్జీనియా లెఫ్టినెంట్ గవర్నర్ గజాలా ఎఫ్ హష్మీ తన హైదరాబాద్ జ్ఞాపకాలైన పాతబస్తీ, చార్మినార్, లాడ్ బజార్, హైదరాబాదీ బిర్యానీ, రైలు ప్రయాణాలను వివరించడంతో ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు. ప్రవాసులు పౌర, రాజకీయ ప్రక్రియల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ రాష్ట్ర ప్రగతి, మౌలిక వసతులు, పెట్టుబడి అవకాశాలను వివరిస్తూ రాష్ట్రాభివృద్ధికి, ఉపాధి కల్పనకు ప్రవాస పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.సమాజ ఐక్యతను చాటారు

తెలంగాణ డైలి న్యూస్ ప్రజల గుండె చప్పుడు తెలుగు దినపత్రిక
బుధవారం, ఆగస్టు 11, 2026



# మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిపై కేసు నమోదు




**నెల్లూరు :** వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. విక్రమ్‌తోపాటు మరో 13 మంది వైసీపీ నేతలపైనా కేసులు నమోదయ్యాయి. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించారంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. గత ఏడాది ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో అవకతవకలు జరిగాయంటూ, వీటిపై సీబీఐ విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైసీపీ నేతలతో కలిసి విక్రమ్‌రెడ్డి గత నాలుగు రోజులుగా ఆత్మకూరులో రిలే నిరాహార దీక్షలు చేశారు.ఆపై నిన్న(సోమవారం) మున్సిపల్ బస్టాండ్ నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించేందుకు యత్నించారు. అయితే ర్యాలీకి ముందస్తు అనుమతి లేదంటూ జేఆర్‌పేట వద్ద పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులతో వైసీపీ నేతలు వాగ్వాదానికి దిగారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఈ ర్యాలీకి సంబంధించి అనుమతి లేదంటూ విక్రమ్ రెడ్డితో పాటు 13 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# లోకేశ్ ఆదేశాలు థాయ్‌లాండ్‌లో విద్యార్థులతో మాట్లాడిన ఏపీ భవన్ అధికారులు




**అమరావతి:** థాయ్‌లాండ్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులతో ఏపీ భవన్ అధికారులు మాట్లాడారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ ఆదేశాల మేరకు విద్యార్థుల పరిస్థితిపై అధికారులు ఆరా తీశారు. ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన సహాయంపై వివరాలు సేకరించారు. విద్యార్థుల పరిస్థితికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని థాయ్‌లాండ్‌లోని భారత రాయబారికి పంపించారు. థాయ్‌లాండ్‌లో స్థానిక కరెన్సీ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు ఏపీ భవన్ అధికారులు తెలిపారు.విద్యార్థులకు సహాయం అందేలా తక్ ఇమ్మిగ్రేషన్ అధికారులకు సూచనలు ఇవ్వాలని భారత రాయబారిని అధికారులు కోరారు. అలాగే విద్యార్థులను సురక్షితంగా స్వదేశానికి పంపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని, వారిని సుంˊక్షితంగా దేశానికి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీ భవన్ అధికారులు వెల్లడించారు.

# అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి తొలగిన అడ్డంకులు




**అమరావతి:** అమరావతిలో సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అడ్డంకులు తొలిగాయి. ఈ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూమిని సేకరించేందుకు అధికారులు ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ రెండు వేర్వేరు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఈ వ్యాజ్యాలను కొట్టివేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చల్లా గుణరంజన్ తీర్పు ఇచ్చారు. అమరావతి సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ విషయంలో అధికారులు చట్టనిబంధనలు అనుసరించలేదని, భూసేకరణ నోటిఫికేషన్‌తో పాటు దానికి అనుగుణంగా ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ పెనుమాక, ఉండవల్లి గ్రామాలకు చెందిన పలువురు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

# శ్రీకాళహస్తి హత్య కేసును ఛేదించిన పోలీసులు నలుగురి అరెస్ట్



**తిరుపతి:** శ్రీకాళహస్తిలో సంచలనంగా మారిన హత్య కేసును తిరుపతి జిల్లా పోలీసులు ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి అంతర్రాష్ట్ర నేరచరిత్ర కలిగిన నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఆగస్టు 2న రాత్రి 7:30 గంటల సమయంలో శ్రీకాళహస్తి పీఆర్ గేట్ ప్రాంతంలో స్వర్ణముఖి నది కట్టపై శివ అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. కేసు నమోదు చేసిన పోలీసులు.. టెక్నికల్ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించారు. వారిని అరెస్ట్ చేసి.. హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.తమిళనాడుకు చెందిన ముగ్గురు, పుత్తూరుకు చెందిన ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై తమిళనాడు రాష్ట్రంలో గతంలో పలు క్రిమినల్ కేసులు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. చెన్నైకి చెందిన థొప్పై గణేశన్ గ్యాంగ్‌తో నిందితులకు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. హత్యకు ఉపయోగించిన బైక్, రెండు కత్తులు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. నిందితులపై పీడీ యాక్ట్ నమోదు చేసేందుకు చర్యలు చేపట్టావన్నారు. కేసును ఛేదించడంలో కీలకంగా పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ సుబ్బరాయుడు అభినందించారు.

# ఇంద్రకీలాద్రిపై ఆగస్టు 14 నుంచి 16 వరకు వరుణ యాగాలు జపాలు




**విజయవాడ:** లోకకల్యాణార్థం, సమృద్ధిగా వర్షాలు కురవాలని ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం దగ్గర త్రయాహ్నిక వరుణ యాగాలు, జపాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరిపించనుంది. ఈ మేరకు దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ఈనెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ప్రత్యేక వైదిక కార్యక్రమాలు నిర్వహించనుంది. దుర్గాఘాట్, పాత యాగశాల వేదికలుగా మూడురోజుల పాటు విశేష హోమాలు, జపాలు, ఘటాభిషేకాలు జరగనున్నాయి.

# ఆక్వా రైతులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్




**అమరావతి:** ఆక్వా రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఆక్వా రైతన్నలకు విద్యుత్ రాయితీ కొనసాగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అన్నదాతలకు యూనిట్ విద్యుత్‌ను రూ. 1.50లకే అందించనుంది. ఈ మేరకు ఆక్వా రైతులకు విద్యుత్ రాయితీపై ఎనర్జీ శాఖ జీవో ఆర్టీ నంబర్-57 జారీ చేసింది. కొత్తగా ప్రకటించిన ఆక్వా జోన్లలోని అర్హత కలిగిన అన్ని ఆక్వా ఫారాలకు రూ. 1.50లకే యూనిట్ రాయితీని ఏపీ సర్కార్ కల్పించనుంది.చట్టాల కింద రిజిస్టరైన అన్ని అర్హత కలిగిన ఆక్వా ఫారాలకు కూడా రూ. 1.50లకే యూనిట్ విద్యుత్‌ను ఏపీ సర్కార్ అందించనుంది. సుమారు 6,500 రిజిస్టర్డ్ ఆక్వా ఫారాలకు ఈ రాయితీ వర్తించనుంది. భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ పొందే అర్హత కలిగిన ఈ ఫారాలకు కూడా రిజిస్ట్రేషన్ తేదీ నుంచి రాయితీ కల్పించనుంది. 2026 జూన్ 1వ తేదీ నుంచి రూ. 1.50లకే యూనిట్ రాయితీని అమలు చేయనుంది.

ఆక్వా ఉత్పత్తి వ్యయంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతన్నలకు ఏపీ సర్కార్ నిర్ణయంతో ఊరట కలిగింది. ప్రపంచ ఆక్వా ఎగుమతుల మార్కెట్‌లో పోటీ ధర, నాణ్యతతో నిలదొక్కుకునేందుకు ఈ విద్యుత్ రాయితీ అందించనుంది. ఆక్వా రైతుల వివరాలను మత్స్యశాఖ కు అందించనుంది. మత్స్యశాఖ ప్రతిపాదనను పరిశీలించిన అనంతరం రాయితీ విస్తరణకు ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడింది పీవీఎన్ మాధవ్



**విశాఖపట్నం:** జార్ఖండ్‌లో గ్రూప్ పరీక్షలో అవకతవకలు జరిగినట్లు తేలిందని.. ఈ క్రమంలోనే విద్యార్థులు ఆందోళన చేస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. వారిపైనా రబ్బర్ బుల్లెట్స్, లాఠీ ఛార్జి చేశారన్నారు. జీజీవీ, కాంగ్రెస్ ప్రభుత్వమే అక్కడ నడుస్తోందని చెప్పారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ అయినట్లు తెలిసిన వెంటనే పరీక్ష రద్దు చేశామని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. కేంద్ర మంత్రి కూడా రాజీనామా చేశారని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న తేడా ఇదే అని చెప్పుకొచ్చారు.జార్ఖండ్‌లో ఎస్ఎస్-సీ పేపర్ లీక్ వల్ల ఎంతో మంది యువత జీవితం రోడ్డుపాలవుతోందని మాధవ్ ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందన్నారు. కేంద్రంలో తప్పు జరిగిందని.. వెంటనే దాన్ని కరెక్ట్ చేశామని అన్నారు. రాహుల్ గాంధీ పిరికివారని.. అందుకే పార్లమెంట్‌కు రాకుండా పారిపోతున్నారని విమర్శించారు. పేపర్ లీక్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో జరిగిన పేపర్ లీకేజీలపై జగన్, షర్మిల ముందుకు రావాలన్నారు. వైసీపీ దిక్కుతోచని స్థితిలో ఉందంటూ వ్యాఖ్యానించారు. డీఎస్సీ పూర్తి పారదర్శకంగా జరిగిందని.. ఏం చేయాలో తెలియక వైసీపీ కావాలని రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. క్రీడా కోటాలో ఉద్యోగాలపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చిందని బీజేపీ ఏపీ అధ్యక్షుడు అన్నారు. వైసీపీ చేస్తున్న నిరసనలను ప్రజలు ఛీత్కరించుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో చేసినట్లు, తమ జీవితాలను నాశనం చేయొద్దని ఉద్యోగులు కూడా ఆందోళన చేశారన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని.. విశాఖలో అత్యధిక స్థానాల్లో కూటమి ప్రభుత్వం గెలుస్తుందని పీవీఎన్ మాధవ్ ధీమా వ్యక్తం చేశారు.

# స్కూల్‌కు వెళ్తూ వాగులో కొట్టుకుపోయిన ఉపాధ్యాయురాలు



**కర్లపాద గ్రామం:** పాఠశాలక వెళ్తూ వాగు దాటే క్రమంలో వరద ఉధృతికి ఓ టీచర్ కొట్టుకుపోయింది. ఈ సం ఘటన ఏపీలోని కర్లపాద గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఎం.మణి కర్లపాద ప్రభుత్వ ప్రాథమిక పాఠాశాలలో టీచర్‌గా పని చేస్తున్నారు. ఎప్పటిలాగే సోమ వారం పాఠశాలకు వెళుతుండగా వాగు దాటే క్రమంలో వరద ప్రవాహానికి కొంతదూరం కొట్టుకుపోయా రు.కొంతదూరం వెళ్లాక ఓ చెట్టు కొమ్మను పట్టుకొని రక్షించమని కేకలు వేయడంతో గమనించిన స్థానికులు వెంటనే ఆమెను కాపాడి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా వాగుపై బ్రిడ్జిని నిర్మించాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు.

# వైసీపీ పట్ల భవిష్యత్‌లో జాగ్రత్తగా ఉండకపోతే తీవ్ర ఇబ్బందులు మంత్రి అచ్చెన్న



**భీమవరం :** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి 'అక్వా రంగం' మానస పుత్రిక అని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మంగళవారం పాలకొల్లులో అక్వా సభలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారంటూ ఆ పార్టీ నేతలపై మండిపడ్డారు. రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించి, మన రాష్ట్రం పేరు చెబితే అందరూ అసహ్యించుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరే సమయానికి రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేని పరిస్థితి ఉందని వివరించారు.

ప్రస్తుతం మన రాష్ట్రం వెంటిలేటర్ నుంచి ఆక్సిజన్ పీల్చుకునే స్థాయికి వచ్చామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తుందని చెప్పారు. 2019లో ఆవేశానికి లోనై ఓ దొంగను, ఓ దోపిడీదారుడిని, ఓ గొడ్డలి పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు. గొడ్డలి పార్టీకి స్వేచ్ఛ ఇస్తే.. రాజ్యాంగాన్ని గౌరవించి అధికారం ఇస్తే సర్వ నాశనం చేశాడంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇటువంటి పార్టీ పట్ల భవిష్యత్‌లో జాగ్రతగా ఉండకపోతే.. తీవ్ర ఇబ్బందులు పడతామని ప్రజలను ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు హెచ్చరించారు.అక్వా రంగాన్ని నాశనం చేసిన వ్యక్తి, పరామర్శ పేరుతో రైతుల దగ్గరకు వస్తే, ప్రశ్నించాల్సిన బాధ్యత మీపై లేదా? అని ప్రజలను ఆయన సూటిగా ప్రశ్నించారు. జగన్ హయాంలో అక్వా ఫీడ్‌కు అవసరమైన వస్తువుల ధరలు పెరగక పోయినా.. వాటి ధరలు ఆరు సార్లు పెంచారని చెప్పారు. త్వరలో ఫిష్ మీల్, ఫిష్ ఆయిల్ ధరలను 50 శాతం తగ్గించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. అదే జరిగితే అక్వా ఫీడ్ ధరలు తగ్గుతాయని తెలిపారు.

# పెల్లెట్ గన్ వాడకంపై ఆర్టీఐ నివేదిక

## సీజేపీ నిరసన వేళ 10 మందికి గాయాలు

**న్యూఢిల్లీ:** కాక్రోచ్ జనతా పార్టీ జూలై 20వ తేదీన చేపట్టిన పార్లమెంట్ మార్చ్‌లో విధ్వంసం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ర్యాలీ తీస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేశారు. ఆ సమయంలో పెల్లెట్ గన్స్( వాడారు. అయితే పెల్లెట్స్ వల్ల సుమారు 10 మంది గాయపడినట్లు ఓ ఆర్టీఐ ఫిర్యాదు ద్వారా వెల్లడైంది. రెండు ఆస్పత్రులు దీనికి సంబంధించిన సమాచారాన్ని ఇచ్చాయి. జూలై 20న జరిగిన పార్లమెంట్ మార్చ్ సమయంలో కనీసం 10 మందికి పెల్లెట్ గాయాలు అయినట్లు తెలిసిందని తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి సాకేత్ గోఖలే తెలిపారు. తమ ఆస్పత్రిలో 9 మంది పెల్లెట్ గాయాలకు చికిత్స తీసుకున్నట్లు లేడీ హార్డింజే మెడికల్ కాలేజీ తన రిపోర్టులో తెలిపింది. ఇక సఫ్దార్‌జంగ్ ఆస్పత్రిలో ఒకరు పెల్లెట్ గాయాలకు చికిత్స తీసుకున్నారు.ఆర్టీఐ నివేదిక ప్రకారం.. పెల్లెట్ గాయాల గురించి ఎయిమ్స్, రామ్ మనోహర్ లోహియా ఆస్పత్రుల వివరాలు అందాల్సి



ఉన్నది. పెల్లెట్ గన్స్ వాడకంపై తీవ్ర దుమారం రేగుతున్నది. ఢిల్లీ పోలీసులు మాత్రం తాము పెల్లెట్స్ వాడలేదని చెప్పారు. కానీ ఆర్పీఎఫ్ నేతృత్వంలోని ఆర్ఏఎఫ్.. బహుశా పెల్లెట్స్ వాడినట్లు అనుమానిస్తున్నారు. పెల్లెట్ గన్స్ అంశంలోనూ విపక్షాలు ఆందోళన చేపట్టాయి. సీజేపీ నిరసనకారులను అడ్డుకునేందుకు 55 రౌండ్ల నాన్ ఎలక్ట్రికల్ షెల్స్, 15 రౌండ్ల ఎలక్ట్రికల్ షెల్స్, 5 టియ్ గ్యాస్ గ్రేనేడ్లు, రెండు రౌండ్ల యాంటీ రాయిట్ గన్స్, రెండు రౌండ్ల ప్లాస్టిక్ పెల్లట్స్ ను ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ వాడినట్లు తెలిసింది.

# ఢిల్లీలో ఉగ్రదాడులు జరుగవచ్చన్న ఇంటెలిజెన్స్

## అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం

**పాకిస్థాన్:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ దేశంలో ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరించాయి. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ మద్దతుతో ఉగ్రవాదులు సరిహద్దుల వద్ద లేదా దేశంలోని ఇతర ప్రాంతాల్లో దాడులకు పాల్పడవచ్చన్న సమాచారంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ బంగ్లాదేశ్ సరిహద్దుల్లో భద్రతను అత్యంత కట్టుదిట్టం చేస్తూ కీలక చర్యలు చేపట్టింది.ఆగస్టు 15న ఢిల్లీ, జమ్మూకాశ్మీర్ వంటి ప్రాంతాల్లో భద్రతా బలగాల దృష్టి వేడుకలపై కేంద్రీకృతమై ఉంటుందని, ఇదే అదనుగా దాడులకు పాల్పడాలని ఐఎస్ఐ భావిస్తున్నదని 'ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ)' అధికారి ఒకరు తెలిపారు. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే), బలూచిస్థాన్‌లో నెలకొన్న అంతర్గత సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఐఎస్ఐ ఈ కుట్రలకు పాల్పడుతున్నట్లు నిఘావర్గాలు అంచనా వేస్తున్నాయి.జమ్మూకాశ్మీర్‌లోకి ఉగ్రవాదులను చొరబడేలా చేయడం, బంగ్లాదేశ్ సరిహద్దుల ద్వారా పంపడం వంటి ప్రయత్నాలు జరగవచ్చని హెచ్చరికలు జారీ అయ్యాయి. అంతేకాకుండా, భద్రత తక్కువగా ఉండే టైర్-2 నగరాలను లక్ష్యంగా చేసుకునే





ప్రమాదం కూడా ఉంది. కొన్నిసార్లు భద్రతా ఏజెన్సీల దృష్టిని పక్కదారి పట్టించేందుకు ఢిల్లీ లేదా కశ్మీర్‌లో దాడులంటూ తప్పుడు సమాచారం సృష్టించి, మరోచోట దాడికి దిగే వ్యూహం కూడా ఐఎస్ఐ అనుసరించవచ్చని ఓ అధికారి వివరించారు.ఈ హెచ్చరికల నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఉన్న పశ్చిమ సరిహద్దులో సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) 'ఆపరేషన్ అలర్ట్' ను ప్రారంభించింది. ఆగస్టు 10 నుంచి 17 వరకు కొనసాగే ఈ ఆపరేషన్‌ను బీఎస్ఎఫ్ సీనియర్ అధికారులు పర్యవేక్షిస్తూ, నిఘా, పెట్రోలింగ్‌ను గణనీయంగా పెంచారు. మరోవైపు బంగ్లాదేశ్ సరిహద్దులో భద్రతను పటిష్టం చేసేందుకు పశ్చిమబెంగాల్‌లోని సరిహద్దు జిల్లాల్లో సుమారు 40 'సబ్సిడరీ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ)' యూనిట్లను ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది.ఈ సరిహద్దు అత్యంత సున్నితమైనది కావడంతో శాశ్వత నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసి చొరబాట్లు, స్మగ్లింగ్ వంటి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు అడ్డుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నది.

# ఎయిర్‌ఫోర్స్ వన్ ఎక్కి ఫుడ్ ట్రక్కులోకి మారి

## సీ-32ఏలో ట్రంప్ సీక్రెట్ జర్నీ

**వాషింగ్టన్:** ఇటీవల నాటో సమావేశాల్లో పాల్గొనేందుకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప టర్కీ వెళ్లిన విషయం తెలిసిందే. అయితే ట్రంప్‌ను హతమారుస్తామని ఇరానియన్లు బెదిరించడంతో ఆయన తన తిరుగు ప్రయాణం లో రహస్యంగా వెళ్లిపోయారు. ఖతార్ బహూకరించిన ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో టర్కీ చేరుకున్న ట్రంప్.. బెదిరింపుల నేపథ్యంలో తన రిటర్న్ జర్నీలో పాత ఎయిర్‌ఫోర్స్ వన్‌లో వెళ్తానని ప్రకటించారు. కానీ అంకారాలోని సెన్‌బోగా విమానాశ్రయంలో మరో స్టంట్ జరిగింది. అందరి కళ్లు గప్పి.. ట్రంప్ మూడవ మిలిటరీ ప్లేన్‌లో వెళ్లారు. చాలా చాకచక్యంగా ఆయన ప్లేన్‌ను మార్చేశారు. తొలుత అందరి ముందు పాత




ఎయిర్ ఫోర్స్ వన్ విమానాన్ని ఎక్కినట్లు చేశారు.ఆ విమానం లోపలికి వెళ్లిన అతను.. ఆ తర్వాత ఆ విమానం వెనుక ఉన్న ఓ కేటరింగ్ ట్రక్కులోకి మారారు. ఆ తర్వాత ఆ ఫుడ్ ట్రక్కు.. ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన సీ-32ఏ విమానం వద్దకు వెళ్లింది. కేటరింగ్ ట్రక్కు నుంచి ట్రంప్ మిలిటరీ విమానంలోకి వెళ్లారు. ఇక కొన్ని నిమిషాల వ్యవధిలో అంకార విమానాశ్రయం నుంచి రెండు ఎయిర్ ఫోర్స్ వన్ విమానాలు, ఓ మిలిటరీ విమానం లండన్‌కు బయలుదేరాయి. అయితే లండన్‌లో ట్రంప్ మళ్లీ తన పాత ఎయిర్ ఫోర్స్ వన్‌లోకి మారిపోయారు. మరో వైపు అంకారా ఎయిర్‌పోర్టులో జర్నలిస్టులు మాత్రం ఎయిర్‌ఫోర్స్ వన్‌లోకి ఎక్కేశారు. వాళ్లంతా ట్రంప్‌తోనే ట్రావెల్ చేస్తున్నట్లు భావించారు. బ్రిటన్‌లోని ఆర్ఏఎఫ్ మిల్డెన్‌హాల్‌కు తొలుత సీ-32ఏ విమానం చేరుకున్నది.

# వలసదారులకు ఆన్‌లైన్ దరఖాస్తు

## తప్పనిసరి చేయనున్న అమెరికా

**అమెరికా:** వలసలను అరికట్టేలా ఇప్పటికే ఉన్న అన్ని విధానాలను అమెరికా ప్రభుత్వం కఠినతరం చేయనుంది. గ్రీన్‌కార్డు పౌరసత్వం ఆశ్రయం వంటి ప్రయోజనాలు పొందేందుకు వల సదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడాన్ని తప్పనిసరి చేయనుంది. మెరుగైన సేవలు అందించేందుకు, నిర్వహణ ఖర్చులను తగ్గించేందుకు 'యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ ఈ కొత్త నిబంధనను తీసుకువచ్చింది.ఈ మేరకు కొత్త నిబంధనను ఫెడరల్ రిజిస్టర్‌లో సోమవారం పబ్లిష్ చేసింది. దాంతో ఈ అప్లికేషన్లు ఆన్‌లైన్‌లో 180 రోజులపాటు అందుబాటులో ఉంటే.. వాటిని ఆ తర్వాత పూర్తిగా ఈ ఫైలింగ్ మాత్రమే చేయాల్సి ఉంటుంది. గ్రీన్‌కార్డు దరఖాస్తులు, రెన్యువల్స్, ఫ్యామిలీ



బేస్డ్ పిటిషన్‌లు, పౌరసత్వం కోసం, ఆశ్రయం కోసం చేసుకునే అభ్యర్థనలు, ఉపాధి అనుమతి దరఖాస్తులు, తాత్కాలిక రక్షిత హోదా ప్రయోజనాలు పొందేందుకు వలసదారులు ఈ ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

# ఇద్దరు మైనర్ కూతుళ్లను చంపి

## తండ్రి ఆత్మహత్యాయత్నం

**బెంగుళూరు:** బెంగుళూరులోని ఓ హోటల్‌లో ఇద్దరు మైనర్ కూతుళ్ల తండ్రి హత్య చేశాడు. ఆ తర్వాత అతను ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేశాడు. ఆ అమ్మాయిలు 5, 10 ఏళ్ల వయసు ఉన్నారు. నిందితుడు 40 ఏళ్ల వ్యక్తి. అతను బెంగుళూరు నార్త్‌లోని నాగవారా నివాసితుడు. డీసీపీ జీకే మిథున్ కుమార్ ప్రకారం.. తాజ్‌హోటల్ సెక్యూర్టీ మేనేజర్ ఇచ్చిన అలర్ట్ ప్రకారం ఇద్దరు చిన్నారులు హత్యకు గురైనట్లు గుర్తించామన్నారు. స్పాట్‌కు వెళ్లిన తర్వాత తండ్రి హత్య చేసినట్లు అనుమానించామని, అతను క్రిటికల్‌గా ఉండడంతో అతన్ని మానిపాల్ ఆస్పత్రికి తరలి




ంచామని డీసీపీ మిథున్ కుమార్ తెలిపారు ప్రాథమిక సమాచారం ఆధారంగా తండ్రియే ఆ ఇద్దరు చిన్నారులను గొంతు నొక్కి చంపినట్లు అనుమానించారు. హత్య ప్రాంతం నుంచి సూసైడ్ నోట్ సేకరించారు.

భార్యతో సమస్యలు ఉన్న కారణంగా హత్య, ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది. తన భార్యకు ఇతరులతో రిలేషన్ ఉన్నట్లు ఆధారాలు ఉన్న నేపథ్యంలో నిందితుడు ఆ ఘాతుకానికి పాల్పడి ఉంటారని డీసీపీ వెల్లడించారు.

ఈ ఘటనలో మర్డర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. నిందితుడికి చికిత్స జరుగుతోంది.

# గౌతమ్ అదానీపై నేరాభియోగాలు

## కేసు డిస్మిస్ చేసిన అమెరికా కోర్టు

**న్యూయార్క్:** అదానీ గ్రూపు చైర్మెన్ గౌతమ్ అదానీకి అమెరికా కోర్టులో ఊరట లభించింది. లంచం కేసులో అదానీపై ఉన్న నేరాభియోగాలను అమెరికా కోర్టు డిస్మిస్ చేసింది. రెండేళ్ల క్రితం అమెరికాలో అదానీపై కేసు దాఖలైన విషయం తెలిసిందే. న్యూయార్క్ ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ జిల్లా కోర్టు ఈ కేసును డిస్మిస్ చేసింది. గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, అదానీ గ్రీన్ సీఈవో వినీత్ జైన్‌పై ఉన్న కేసులను డిస్మిస్ చేస్తున్నట్లు కోర్టు చెప్పింది. న్యాయవాది నికోలస్ గారౌఫిస్ ఈ తీర్పును వెలువరించారు. ఈ కేసును డిస్మిస్ చేయడంతో.. అదానీపై నేరాభియోగాలు పర్మనెంట్‌గా కొట్టివేసినట్లు అవుతుంది. ఇదే రకమైన నేరాభియోగాలను మళ్లీ నమోదు చేయరాదు.2024 నవంబర్‌లో గౌతమ్ అదానీపై క్రిమినల్ కేసు పెట్టారు. సోలార్ పవర్ కాంట్రాక్టులు పొందేందుకు భారతీయ ప్రభుత్వ అధికారులకు సుమారు 250 మిలియన్ల డాలర్ల లంచం ఇచ్చినట్లు గౌతమ్ అదానీ, సాగర్ అదానీ, వినీత్ జైన్‌లపై అమెరికా ప్రాసిక్యూటర్లు ఆరోపణలు చేశారు. సోలార్ పవర్ ప్రాజెక్టుల ద్వారా సుమారు 2 బిలియన్ల డాలర్ల ఆర్జించాలని అదానీ గ్రూపు భావించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అమెరికా మార్కెట్‌లో



బాండ్లు జారీ చేయడం ద్వారా సుమారు మూడు బిలియన్ల డాలర్లు ఆర్జించారని, దీంట్లో పెట్టుబడిదారులను తప్పుదోవ పట్టించారని అమెరికా ప్రాసిక్యూటర్లు ఆరోపించారు. కానీ అదానీ గ్రూపు ఈ ఆరోపణలను ఎప్పటికప్పుడు కొట్టిపారేసింది. నిరాధార ఆరోపణలు అని పేర్కొన్నది. చట్టాలు, నిబంధల ప్రకారమే వ్యవహరించినట్లు అదానీ గ్రూపు తెలిపింది.

**తీర్పును స్వాగతించిన అదానీ**

అమెరికా కోర్టు ఇచ్చిన తీర్పు పట్ల గౌతమ్ అదానీ రియాక్ట్ అయ్యారు. కోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. హుందాగా ఆ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని, న్యాయ ప్రక్రియపై గాఢమైన గౌరవం ఉందన్నారు. ఈ సంకట కాలంలో సత్యంపై నమ్మకం, చట్టంపై విశ్వాసంతో ఉన్నట్లు చెప్పారు. ఎక్స్ అకౌంట్‌లో గౌతమ్ అదానీ స్పందించారు. తమపై నమ్మకంతో ఉన్నవారికి ధన్యవాదాలు చెబుతున్నట్లు పేర్కొన్నారు.

ఏదేమైనా తమ పని తాము చేసుకుపోతామని, దేశ నిర్మాణం కోసం శ్రమిస్తామని, విలువలను క్రియేట్ చేస్తామని, బహుల ప్రయోజనాల కోసం పనిచేయనున్నట్లు చెప్పారు. అదే తమ కమి ట్‌మెంట్ అన్నారు.

# మాపై ఆంక్షలు విధించడం అమెరికాకు

## వ్యసనంగా మారింది ఇరాన్

**అమెరికా :** అమెరికా తరచూ తమ దేశంపై ఆంక్షలు విధిస్తు న్నదని, మాపై ఆంక్షలు విధించడం అమెరికాకు ఒక వ్యసనంగా మారిందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి విమర్శించారు. ఆంక్షలతో ఇరాన్ ను 'ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాం' అని అమెరికా ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బెసెంట్ చెప్పడం పై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దౌత్య మార్గంలో లక్ష్యాలను సాధించలేనప్పుడల్లా అమెరికా ఆంక్షలు విధిస్తోందని ఆరోపించారు.లక్ష్యాలు అందుకోలేకపోతే ఆంక్షల తీవ్రత మరింత పెంచుతోందని బఘాయి విమర్శించారు. ఇది ఒక అలవాటుగా, చివరకు వ్యసనంగా మారిందని ఎక్స్ వేదికగా ఆయన మండిపడ్డారు. ఆంక్షలతో ఇరాన్‌ను లొంగదీసుకోవడం సాధ్యం కాదని బఘాయి స్పష్టంచేశారు. దశాబ్దాలుగా ఇలాంటి ఆంక్షలను ఎదుర్కొంటూనే ఉన్నా




మని చెప్పారు. అమెరికా నేతలు ఈ చెడు అలవాటును కొన సాగిస్తే.. సంక్షోభం నుంచి గౌరవప్రదంగా బయటపడే అవకాశాలను వారే దెబ్బ తీసుకుంటారని హెచ్చరించారు.మరోవైపు ఇరాన్ ప్రభుత్వం డిజిటల్ ఆస్తులు, రహస్య బ్యాంకింగ్ నెట్‌వర్క్‌లపై ఆధారపడుతోందని స్కాట్ బెసెంట్ ఆరోపించారు. వారి అక్రమ ఆర్థిక నెట్‌వర్క్‌లను గుర్తించి ధ్వంసం చేస్తామని తెలిపారు.

### అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్‌లో

## అంతర్భాగమే కేంద్రం




**అరుణాచల్‌ప్రదేశ్:** అరుణాచల్‌ప్రదేశ్ ఎప్పటికీ భారత్ లో అంతర్భాగమేనని విదేశాంగ శాఖ మరోసారి స్పష్టం చేసింది. అది ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందని పేర్కొన్నది. ఈ వాస్తవాన్ని మార్చడం ఎవరితరం కాదని తేల్చి చెప్పింది. అరుణాచల్‌లో 27 ప్రాంతాలకు భారత పేర్లను అధికారికంగా గుర్తించడంపై చైనా చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో భారత్ ఈ విధంగా స్పందించింది.విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌లో విడదీయలేని అంతర్భాగమని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎలాంటి సందేహాలకు తావులేదన్నారు. భారత నిర్ణయాన్ని 'చెల్లదు' అంటూ చైనా చేసిన ప్రకటనను పరోక్షంగా ఈ వాస్తవాన్ని ఎవరూ మార్చలేరని స్పష్టం చేశారు.

# ఎఫ్‌సీఆర్ఏ బిల్లును జేపీసీకి పంపనున్న కేంద్రం

## ప్రతిపక్షాల ఆందోళనల నేపథ్యంలో నిర్ణయం

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఎఫ్‌సీఆర్ఏ బిల్లుపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. మంగళవారం కూడా లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరగగా ప్రతిపక్షాలు అడ్డుకున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ ఆధ్వర్యంలోని ఎన్‌డీయే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపాలని కేంద్రం నిర్ణయించింది. ఫారెన్ కంట్రిబ్యూషన్ (రెగ్యులేషన్) అమెండ్‌మెంట్ బిల్, 2026 (ఎఫ్‌సీఆర్ఏ) పేరుతో ఈ సవరణ బిల్లును కేంద్రం గత మార్చి 25న లోక్‌సభలో ప్రవేశపెట్టింది. తాజాగా దీనిపై చర్చ జరిగింది.అయితే, ఈ బిల్లును ప్రతిపక్షాలతోపాటు పలు క్రిస్టియన్ సంస్థలు కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఇండియాలోని కంపెనీలకు, స్వచ్ఛంద సంస్థలకు విదేశాల నుంచి అందుతున్న నిధులపై నియంత్రణకు, పారదర్శకత కోసం కేంద్రం ఈ బిల్లును తీసుకొస్తోంది. ఈ బిల్లు ప్రకారం విదేశాల



నుంచి అందుతున్న నిధుల కోసం ఒక ప్రత్యేక పర్యవేక్షణా వ్యవస్థను ఏర్పాటు చేస్తారు. విదేశీ సంస్థలకు చెందిన నిధులు, ఆస్తులు, విరాళాల్ని ఈ సంస్థ పర్యవేక్షిస్తుంది. మతపరమైన సంస్థకు చెందిన ఆస్తుల విషయంలో కూడా ఆయా నిర్వహణా సంస్థలు వాటి ఔన్నత్యాన్ని, విశ్వాసాన్ని కాపాడాలి. ఈ విషయంలో ఏదైనా సంస్థ నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటారు. ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. ఈ బిల్లును తమిళనాడుతోపాటు మిజోరం వ్యతిరేకిస్తున్నాయి. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ తమిళనాడు ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం కూడా చేసింది.ఎఫ్‌సీఆర్ఏ పోర్టల్ ప్రకారం 2019 నుంచి 2022 మధ్య 13,520 సంస్థలకు విదేశాల నుంచి రూ.55,741 కోట్లు విరాళాలుగా వచ్చాయి. విరాళాలు అందుకుంటున్న సంస్థలకు సంబంధించి 2026, జూలై 15 నాటికి 14,449 సంస్థలకు సర్టిఫికెట్లు ఉన్నాయి. 22,498 సర్టిఫికెట్లు రద్దయ్యాయి. 15,212 సంస్థలకు చెందిన సర్టిఫికెట్ల గడువు ముగిసింది. ఇలాంటి పరిస్థితుల మధ్య ఎఫ్‌సీఆర్ఏ సవరణ బిల్లును జేపీసీకి కేంద్రం పంపనుంది. అక్కడ ఈ కమిటీ బిల్లులోని అంశాల్ని పరిశీలిస్తుంది. తగిన సూచనలు చేస్తుంది. అనంతరం మార్పులు, చేర్పులకు అవకాశం ఉంది. తర్వాత ఈ బిల్లు మళ్లీ పార్లమెంట్ ముంగిటకు వస్తుంది.

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters ,
rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.